## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం






JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:132 | ఆదివారం డిసెంబర్ 7 2025 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


### డీప్‌ఫేక్‌ను నియంత్రించేలా
## లోక్‌సభలో బిల్లు



- డీప్‌ఫేక్ నియంత్రణకు సంబంధించిన బిల్లును లోక్‌సభ ముందుకు తీసుకువచ్చారు.
- ఇది డీప్‌ఫేక్ కంటెంట్ కట్టడికి అవసరమైన లీగల్ ఫ్రేమ్‌వర్క్‌ను రూపొందించే ప్రైవేట్ మెంబర్ బిల్లు.
- శివసేన ఎంపీ శ్రీకాంత్ శిందే ఈ బిల్లును ప్రవేశపెట్టారు.

2లో

### అమెరికా ప్రమాదంలో
### హైదరాబాద్ యువతి మృతి



2లో

- శోకసంద్రంలో కటుఉంబ సభ్యులు

## భారత్-అమెరికా ట్రేడ్ డీల్..
## డిసెంబర్ 10 నుంచి చర్చలు





దిల్లీ: భారత్-అమెరికా మధ్య ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పంద చర్చలు డిసెంబర్ 10 నుంచి ప్రారంభం కానున్నట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. మూడు రోజుల పాటు సాగే ఈ చర్చల్లో మొదటి విడత ఒప్పందంపై దృష్టి సారించనున్నారు.దిల్లీలో జరగబోయే ఈ చర్చలకు యూఎస్ తరఫున హాజరవుతున్న బృందంలో డిప్యూటీ ట్రేడ్ రిప్రజెంటేటివ్ రిక్ స్విట్జర్ పాల్గొననున్నారు. భారత ఎగుమతులపై అమెరికా 50 శాతం సుంకాలు విధించిన విషయం తెలిసిందే. ఆ తర్వాత వాణిజ్య ఒప్పందంపై చర్చలు జరగడం ఇది రెండోసారి. చివరిసారి అగ్రరాజ్య ప్రతినిధులు సెప్టెంబరు 16న భారత్‌కు వచ్చారు. అనంతరం సెప్టెంబరు 22న వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ నేతృత్వంలోని బృందం అమెరికాకు వెల్లింది.

పేజి 2లో

# ఎస్ఎల్‌బీసీ పూర్తి
## చేసి నల్గొండ జిల్లాకు నీరు అందిస్తాం





- కేసీఆర్ పదేళ్లపాటు పట్టించుకోకుండా నిర్లక్ష్యం
- ప్రజలను పట్టించుకోకుండా నిరంకుశంగా కెసిఆర్ పాలన
- కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే కొత్త రేషన్ కార్డులు
- దొడ్డు బియ్యం రద్దు చేసి సన్నబియ్యం ఇస్తున్నాం
- పేదలకు 4.50లక్షల ఇళ్లు మంజూరు చేశాం
- దేవరకొండ సభలో సిఎం రేవంత్

గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ప్రాజెక్టులను పండబెట్టారని, ఈ ప్రభుత్వ హయాంలోనే ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టు పూర్తి చేసి నల్గొండ జిల్లాకు నీరు అందిస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారు. ఎస్ఎల్‌బీసీను కేసీఆర్ పదేళ్లపాటు పట్టించుకోలేదు, నిర్లక్ష్యం చేశారు. ఎస్ఎల్‌బీసీ ఆగిందని మామ, అల్లుడు డ్యాన్సులు చేస్తున్నారు. ఎవరూ అడ్డుపడ్డా ఎస్ఎల్‌బీసీను పూర్తిచేసి తీరుతాం' అని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా నల్గొండ జిల్లా దేవరకొండ నియోజకవర్గంలో రూ.23 కోట్లతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. పోరాటాల పౌరుషం ఉన్న గడ్డ నల్గొండ. నిజాం నిరంకుశ పాలనను ఎదురించిన జిల్లా నల్గొండ. ప్రజా ప్రభుత్వానికి అండగా నిలిచిన అందరికీ ధన్యవాదాలు అని తెలిపారు. గత ప్రభుత్వం పదేళ్ల పాటు పేదలకు ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే కొత్త రేషన్ కార్డులు ఇచ్చింది. రేషన్ కార్డులపై దొడ్డు బియ్యం రద్దు చేసి సన్నబియ్యం ఇస్తున్నాం. పేజి 2లో

## ప్రయాణికుల డబ్బు వెంటనే వెనక్కి

ఇండిగో సంక్షోభంతో ధరలు పెంచకుండా చర్యలు
పరిస్థితిపై పూర్తిస్థాయిలో చర్యలు: రామ్మోహన్ నాయుడు




2లో..

### విదేశీ చట్టాలను మనదేశంలో
## ఎలా తెస్తారు




2లో..

- ఇక్కడి సామాజిక పరిస్థితులు వేరు కదా
- కార్మిక చట్టాలకు వ్యతిరేకంగా కేంద్రంపై పోరాడుదాం
- రౌండ్ టేబుల్ సమావేశంలో కెటిఆర్ పిలుపు

## గాంధీ నెహ్రూలపై దుష్ప్రచారం

- విషప్రచారం చేసతున్న బిజెపి
- మండిపడ్డ కాంగ్రెస్ నేత జగ్గారెడ్డి



2లో

## ఏపీలోని పట్టణాలకు రూ. 281కోట్ల నిధులు

- జీవో జారీ చేసిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
- రెండో విడతగా రూ. 281.89 కోట్ల విడుదల

అమరావతి,డిసెంబం6(ఆర్ఎన్ఎ): ఆంధ్రప్రదేశ్‌లోని పట్టణాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు విడుదలయ్యాయి. 15వ ఆర్థిక సంఘం సిఫార్సుల మేరకు, పది లక్షల లోపు జనాభా ఉన్న (నాన్-మిలియన్ ప్లస్) నగరాలకు రెండో విడత గ్రాంట్‌గా రూ. 281.89 కోట్లను కేంద్రం మంజూరు చేసింది. పేజి 2లో




## తెలంగాణ భవితకు బాట గ్లోబల్ సమ్మిట్

- రాష్ట్రానికి పెట్టుబడులు ఆకర్షించడమే లక్ష్యం
- విజన్ డాక్యుమెంట్ ద్వారా ప్రపంచాన్ని ఆకర్షిస్తాం
- 8న గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రారంభోత్సవం
- మీడియాకు వెల్లడించిన మంత్రుల భట్టి, శ్రీధర్ బాబు



2లో..

# ప్రయాణికుల డబ్బు వెంటనే వెనక్కి

మొదటి పేజీ తరువాయి

న్యూఢిల్లీ,డిసెంబరు6: ఇండిగో సంక్షోభం నేపథ్యంలో విమాన టికెట్ల ధరలు పెంచకూడదని ఆదేశాలు ఇచ్చామని కేంద్ర విమానయానశాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు స్పష్టం చేశారు. ఈ పరిస్తితి ఆధారంగా సంస్థలు ధరలు పెంచితే ఊరుకోబోమని అన్నారు. విమాన టిక్కెట్ గరిష్ఠంగా రూ.18వేలు మించొద్దని ఆదేశాలు జారీ చేశారు. టికెట్ ధరలను నాలుగు కేటగిరీలుగా మంత్రిత్వ శాఖ విభిజించారు. 500 కిలోమీటర్లకు ఒక రేటు, 500 నుంచి 1000 కిలో మీటర్లకు ఒక రేటు ఉంటుందని మంత్రి రామ్మోహన్ నాయుడు స్పష్టం చేశారు. ఇండిగో విమానాల రద్దు, ప్రయాణికుల అవస్థలపై కేంద్రమంత్రి మాట్లాడారు. ఎఫ్‌డీటీఎల్ నిబంధనలు అందరూ పాటిస్తున్నారు. ప్రత్యేకంగా కమిటీ వేసి విచారణకు ఆదేశించాం. కమిటీ నివేదిక ఆధారంగా చర్యలు తీసుకుంటాం. ఇండిగో కచ్చితంగా సమాధానం చెప్పాల్సిందేనని అన్నాడు. మా మంత్రిత్వశాఖ పూర్తి దృష్టి ప్రయాణికులపైనే ఉందన్నారు . ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశించాం. రైల్వే శాఖ ప్రత్యేక రైళ్లు ఏర్పాటు చేసింది. 24గంటల్లోగా అంటే ఆదివారం రాత్రి 8గంటల్లోపు రీఫండ్ చేయాలని ఇండిగోను ఆదేశించాం అని రామ్మోహన్ నాయుడు తెలిపారు. ఇండిగో సంక్షోభంతో ప్రయాణికులు కొంత ఇబ్బందులు ఎదుర్కొన్నారని రామ్మోహన్ నాయుడు వ్యాఖ్యానించారు. టికెట్ బుక్ చేసుకున్న ప్రయాణికులందరికీ రేపటిలోగా డబ్బులు రిఫండ్ చేయాలని ఆదేశించామని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఇలాంటి అంశం పునరావృతం కాకుండా కఠిన చర్యలు చేపడుతున్నామని హెచ్చరించారు. కేవలం ఇద్దరే ప్రైవేట్ ఎయిర్‌లైన్స్ ఉండటంతో కొంత ఇబ్బందులు ఎదుర్కొన్నామని చెప్పుకొచ్చారు. డీజీసీఏ తరపున ఇప్పటికే స్పష్టమైన ఆదేశాలు జారీ చేశామని ప్రస్తావించారు. దీనికి కారణమైన బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని వార్నింగ్ ఇచ్చారు.

# ఏపీలోని పట్టణాలకు రూ. 281కోట్ల నిధులు

మొదటి పేజీ తరువాయి

ఈ నిధుల వినియోగానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు (జీవో) జారీ చేసింది. ఈ నిధులను ప్రధానంగా పట్టణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పన కోసం వినియోగించనున్నారు. ముఖ్యంగా రోడ్లు, వీధి దీపాలు, పారిశుద్ధ్య నిర్వహణ, తాగునీటి సరఫరా వంటి ప్రాథమిక అవసరాల మెరుగుదలకు ప్రాధాన్యత ఇవ్వనున్నారు. విడుదలైన నిధులను "టైడ్" మరియు "అన్-టైడ్" గ్రాంట్ల రూపంలో కేటాయించారు. ఈ విధానం వల్ల ప్రతి పట్టణం తమ స్థానిక అవసరాలకు అనుగుణంగా నిధులను ఖర్చు చేసుకునేందుకు వెసులుబాటు కలుగుతుంది. ఏయే పనులకు ఎంత మొత్తం కేటాయించాలనేది స్థానిక పరిస్థితులను బట్టి నిర్ణయిస్తారు. ఈ నిధుల విడుదలతో రాష్ట్రంలోని చిన్న, మధ్య తరహా పట్టణాల్లో అభివృద్ధి పనులు మరింత వేగవంతం కానున్నాయి. ప్రభుత్వం జీవో జారీ చేయడంతో నిధుల వినియోగానికి మార్గం సుగమమైంది.

# భారత్-అమెరికా ట్రేడ్ డీల్.. డిసెంబర్ 10 నుంచి చర్చలు

మొదటి పేజీ తరువాయి

**రూపాయి పతనం.. నిర్మలా సీతారామన్ కీలక వ్యాఖ్యలు**

ఈ క్యాలండర్ ఏడాదిలోనే అమెరికాతో తొలి దశ వాణిజ్య ఒప్పందం కుదిరే అవకాశం ఉందని ఇటీవల వాణిజ్య శాఖ కార్యదర్శి రాజేశ్ అగర్వాల్ వెల్లడించారు. అందులో భారత ఎగుమతిదారులకు లబ్ధిచేకూరేలా సుంకాల అంశాన్ని కూడా ప్రస్తావిస్తామని తెలిపారు. అలాగే టారిఫ్‌ల సమస్య పరిష్కారానికి ఓ దఫా.. పూర్తిస్థాయి వాణిజ్య ఒప్పందం దిశగా మరో విడత చర్చలు జరుపుతామని చెప్పారు.

2025 డిసెంబరు నాటికి వాణిజ్య చర్చలు పూర్తి కావాలని ఇరు దేశాలు నిర్దేశించుకున్నాయి. ఆ దిశగా ఇప్పటి వరకు ఆరు విడతలు సమావేశం అయ్యారు. ప్రస్తుతం భారత్-అమెరికా మధ్య ద్వైపాక్షిక వాణిజ్యం విలువ 191 బిలియన్ డాలర్లుగా ఉంది. 2030 నాటికి దీన్ని 500 బిలియన్ డాలర్లకు చేర్చాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.

# తల్లిదండ్రులను విస్మరిస్తే జైలుకే

( జగిత్యాల నియోజకవర్గం డిసెంబర్ 6)

**జగిత్యాల ఆర్డీవో మధుసూదన్**



జగిత్యాల: వయోవృద్ధులైన తల్లిదండ్రులను పోషించాల్సిన భాద్యత పిల్లలదేనని విస్మరిస్తే జైలు శిక్ష జరిమానా తదితర చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జగిత్యాల డివిజన్ ఆర్డీవో, వయో వృద్ధుల ట్రిబ్యునల్ చైర్మన్ పి. మధుసూదన్ హెచ్చరించారు. శనివారం ఆర్డీవో ఛాంబర్లో వృద్ధుల నిరాధరణ కేసులను విచారించారు. జగిత్యాల రూరల్ మండలం గుల్లపేట గ్రామానికి చెందిన గుర్రాల రాజవ్వ, గొల్లపల్లి మండలం మల్లన్నపేట్ కు చెందిన శేకుట గంగన్న, రాయికల్ మండలం అల్లీపూర్ కు చెందిన దాసరి లక్ష్మిబాయి,కొడిమ్యాల మండలం పూడూర్ కు చెందిన బేతేల్లి వసంత ల కొడుకులు, కోడళ్ళు, కూతుర్లను ఆర్డీవో విచారించారు. వయో వృద్ధుల తరపున సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ తన వాదనలు వినిపించారు. ఈ విచారణ ల్లో ఏ. వో. రవికాంత్, సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్, కౌన్సిలింగ్ అధికారులు పి. హన్మంత్ రెడ్డి, వెల్ ముల ప్రకాష్ రావు, ఎఫ్. ఆర్. వో. కొండయ్య, సెక్షన్ సీనియర్ అసిస్టెంట్ కృష్ణార్చన, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఎల్‌బీసీ పూర్తి చేసి నల్గొండ జిల్లాకు నీరు అందిస్తాం

మొదటిపేజీ తరువాయి

పేదల ఆకలి తీర్చినప్పుడే నిజమైన ఇందిరమ్మ రాజ్యం అని మన ప్రభుత్వం సంపూర్ణంగా విశ్వసిస్తోంది. దేశంలో సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమే. గుజరాత్ సహా దేశంలో మరే రాష్ట్రంలోనూ సన్న బియ్యం ఇవ్వట్లేదు. యూపీఏ ప్రభుత్వ హయాములో రాష్ట్రంలో 25లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం జరిగింది. గత పదేళ్లలో ఎంతమంది పేదలకు ఇళ్లు ఇచ్చారో కేసీఆర్ చెప్పాలి. మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే 4.50లక్షల ఇళ్లు పేదలకు మంజూరు చేశాం. లంబాడీలకు ఎస్టీ రిజర్వేషన్లు కల్పించిందే ఇందిరమ్మ ప్రభుత్వం.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే 25లక్షల మంది రైతులకు రుణమాఫీ చేసింది. ఒకే విడతలో రూ.2లక్షల చొప్పున రూ.21వేల కోట్లను రైతుల ఖాతాల్లో వేశాం. రుణమాఫీ పేరిట పదేళ్లపాటు రైతులను కేసీఆర్ మోసం చేశారు. గతంలో మంత్రులు, ఎమ్మెల్యేలను కూడా కేసీఆర్ కలిసేవారు కాదు. ప్రగతి భవన్, ఫామ్‌హౌజ్‌లోకి ఎవ్వరినీ రానివ్వలేదు. కానీ, నిన్న ఇద్దరు సర్పంచ్‌లను కూర్చోబెట్టుకుని మళ్లీ మనకు మంచి రోజులు వస్తాయని చెబుతున్నారు. కేసీఆర్ ఓడిపోయాకే రాష్ట్రానికి, ప్రజలకు మేలు జరుగుతోంది. కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేసిన ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టును కేసీఆర్ పదేళ్లపాటు పట్టించుకోలేదు. ఈ ప్రభుత్వ హయాంలోనే ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టును పూర్తి చేస్తాం. ఎస్ఎల్‌బీసీ పనులు ప్రారంభించగానే సొరంగంలో దురదృష్టవశాత్తూ ప్రమాదం జరిగింది. సొరంగంలో ప్రమాదం జరిగితే భారత రాష్ట్ర సమితి నేతలు సంబరపడ్డారు. ఏదేమైనా టన్నెల్‌ను పూర్తి చేసి నీరు అందిస్తాం' అని సీఎం అన్నారు. తమ ప్రభుత్వంలో సంక్షేమం, అభివృద్ధి రెండుకళ్లుగా పాలన సాగుతోందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ప్రజాపాలన రెండేళ్లు పూర్తిచేసుకుంటున్నామని పేర్కొన్నారు. నిజాంలు, రజాకార్లను తరిమికొట్టిన ప్రాంతం నల్గొండ అని చెప్పుకొచ్చారు. గడీల పాలనను ప్రజలు తరిమికొట్టారని ప్రస్తావించారు. కేసీఆర్ హయాంలో పేదలకు రేషన్ కార్డులు ఇవ్వాలనే ఆలోచనే చేయలేదని

విమర్శించారు. పేదలందరికీ తమ ప్రభుత్వంలో రేషన్ కార్డులు ఇచ్చామని స్పష్టం చేశారు. పేదలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నామని పేర్కొన్నారు. పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. అనంతరం భారీ బహిరంగ సభలో ప్రసంగించారు సీఎం రేవంత్‌రెడ్డి. 'కేసీఆర్ హయాంలో పేదలకు దొడ్డుబియ్యం ఇచ్చారు. దేశంలో ఏ రాష్ట్రంలోనూ సన్నబియ్యం ఇవ్వట్లేదు. మా హయాంలో సన్నబియ్యం సరఫరా చేస్తున్నాం. పేదల ఆకలి తీర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం. డబుల్ బెడ్‌రూం ఇళ్లు ఇస్తానని మాట ఇచ్చి కేసీఆర్ మోసం చేశారు. యూపీఏ హయాంలో తెలంగాణలో 25 లక్షల ఇళ్లు మంజూరు చేశారు. ఇప్పుడు తెలంగాణలో 4 లక్షలకు పైగా ఇళ్లు కడుతున్నాం. పదేళ్ల కేసీఆర్ పాలనలో ఎన్ని ఇళ్లు ఇచ్చారో చెప్పాలి. కాంగ్రెస్ పాలనలో పేదలకు న్యాయం జరగుతుంది. కాంగ్రెస్ గెలిస్తే కరెంట్ ఉండదన్నారు. 24 గంటలపాటు ఉచిత విద్యుత్ ఇచ్చిన ఘనత మాదే. ఉచిత కరెంట్ పేటెంట్ కాంగ్రెస్‌దే. పేదలంటే కేసీఆర్‌కు ఇష్టం ఉండదు. రైతులను కేసీఆర్ మోసం చేశారు' అని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. 'మంచిరోజులు వస్తాయని కేసీఆర్ అంటున్నారు. పదేళ్ల దోపిడీ ఇంకా చాల్లేదా కేసీఆర్?. ఆయన మళ్లీ అధికారంలోకి వస్తే మనల్ని ముంచే రోజులొస్తాయి. అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు బండకేసి కొట్టింది గుర్తులేదా..? అయిన.. మీ కుమారుడే మీకు పెద్ద గుదిబండ. కేటీఆర్ ఉన్నంతకాలం బీఆర్ఎస్‌ను ప్రజలు బండకేసి కొడుతూనే ఉంటారు. కేసీఆర్ ఓడిపోయాకే ప్రజలకు మంచి జరిగిందని.. గతంలో మంత్రులు, ఎమ్మెల్యేలనూ కలవలేదు. ఫామ్‌హౌస్, ప్రగతి భవన్‌కు ఎవరినీ రానివ్వలేదు. ఇప్పుడు సర్పంచ్‌లు, వార్డు మెంబర్లనూ కలుస్తున్నారు. యువతకు 60 వేల ఉద్యోగాలు ఇచ్చాం. భవిష్యత్‌లో మరో 40 వేల ఉద్యోగాలు భర్తీ చేస్తాం. రాష్ట్ర మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఉత్తమ్ కుమార్‌రెడ్డి, మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డితో పాటుపలువురు ఎమ్మెల్యేలు సభలో పాల్గొన్నారు.

# తెలంగాణ భవితకు బాట గ్లోబల్ సమ్మిట్

మొదటి పేజీ తరువాయి

గ్లోబల్ సమ్మిట్ తెలంగాణ భవిష్యత్ కు సంబంధించిన సమ్మిట్ అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. రాష్ట్రానికి కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు సమ్మిట్ ఉపయోగ పడుతుందన్నారు. గ్లోబల్ సమిట్.. తెలంగాణ రాష్ట్ర భవిష్యత్‌కు సంబంధించింది, మా విజన్ డాక్యుమెంట్ ద్వారా ప్రపంచం దృష్టిని ఆకర్షిస్తామని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. గ్లోబల్ సమిట్ వివరాలను మంత్రి శ్రీధర్‌బాబుతో కలిసి ఆయన మీడియాకు వివరించారు.డిసెంబర్ 8 మధ్యాహ్నం ఒంటిగంటకు గ్లోబల్ సమ్మిట్ ను గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ప్రారంభిస్తారని చెప్పారు. తొలి రోజు ముఖ్యమంత్రి, మంత్రుల ప్రసంగాలు ఉంటాయని చెప్పారు. మొత్తం 27 సెషన్లు ఉంటాయన్నారు. తెలంగాణ విజన్ డాక్యుమెంటరీ ప్రపంచ దృష్టిని ఆకర్షిస్తామని చెప్పారు. ఈ మేరకు శనివారం గవర్నర్ విష్ణుదేవ్ వర్మను కలిసిన భట్టి సమ్మిట్‌కు ఆహ్వానించారు. డిసెంబర్ 8న మధ్యాహ్నం ఒంటి గంట నుంచి 3 గంటల వరకు ప్రసంగాలు ఉంటాయన్నారు. మధ్యాహ్నం 2.30గంటలకు రేవంత్ ప్రసంగిస్తారని చెప్పారు . మధ్యాహ్నం 3 గంటల నుంచి పలు రంగాలపై చర్చ జరుగుతుందని.. 3 గంటల నుంచి 4 గంటల వరకు విద్యుత్ రంగంపై చర్చ ఉంటుందని తెలిపారు. సెమీకండక్టర్లు, గ్రీన్ ఎర్జీ , ఎరోస్పేస్ ఎడ్యుకేషన్ పై చర్చ జరుగుతుందన్నారు. సాయంత్రం 6గంటలకు సమ్మిట్ ముగుస్తుందన్నారు డిసెంబర్ 9వ తేదీ ఉదయం 10 గంటలకు సమ్మిట్ మళ్లీ ప్రారంభం అవుతుందని భట్టి చెప్పారు. సాయంత్రం 6 గంటలకు ముగుస్తుంద న్నారు. రాష్ట్ర ప్రయోజనాలు కోరుకునే వారు ఈ సమ్మిట్ లో పాల్గొనవచ్చని చెప్పారు. ఇండిగో విమాన సమస్య ఉండటంతో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ముఖ్యమైన వాళ్లు రావడానికి ఇబ్బంది ఉంటే వాళ్లకు ప్రత్యేక విమానం ఏర్పాటు చేస్తామని తెలిపారు. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్‌లో 27 సెషన్లు ఉంటాయి. వివిధ రంగాలకు చెందిన నిపుణులు, నిష్ణాతులను సమిట్‌కు ఆహ్వానించాం. ఎయిర్‌లైన్స్ సమస్య త్వరలోనే పరిష్కారం అవుతుందని భావిస్తున్నాం. సమిట్‌కు వివిధ దేశాల ప్రతినిధులు భారీ సంఖ్యలో వస్తారు. ముఖ్యఅతిథులకు సమస్య వస్తే ప్రత్యేక విమానం ఏర్పాటు చేస్తాం. ఇలాంటి సమిట్ గతంలో ఎప్పుడూ జరగలేదు' అని భట్టి విక్రమార్క తెలిపారు. ఇకపోతే తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్ అజెండా ఖరారైంది. సోమ, మంగళవారాల్లో ఫ్యూచర్‌సిటీ వేదికగా ఈ సమిట్ జరగనుంది. అంగరంగ వైభవంగా అంతర్జాతీయ ఆర్థిక సదస్సు నిర్వహణకు అధికారులు ప్రణాళిక సిద్ధం చేశారు. రెండ్రోజుల సదస్సులో వివిధ అంశాలపై 27 ప్రత్యేక సెషన్లు నిర్వహించనున్నారు. దేశ విదేశాల నుంచి ప్రముఖులు తరలిరానున్నారు. 8, 9 తేదీల్లో రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం మీర్‌ఖాన్‌పేటలోని 'ఫ్యూచర్ సిటీ'లో 100 ఎకరాల విస్తీర్ణంలో సదస్సు నిర్వహిస్తున్నారు. దేశ, విదేశాల నుంచి దిగ్గజ పారిశ్రామికవేత్తలు, సినీ, క్రీడా ప్రముఖులు హాజరు కానుండడంతో.. అంతర్జాతీయ ప్రమాణాలతో వేదికలు సిద్ధమవుతున్నాయి. 9న సాయంత్రం తెలంగాణ రైజింగ్ గ్లోబల్ డాక్యుమెంట్ ఆవిష్కరించనున్నారు. 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల వ్యవస్థగా తీర్చిదిద్దే రోడ్ మ్యాప్‌ను ప్రభుత్వం ప్రకటించనుంది. ఒలింపిక్ గోల్డ్ క్వెస్ట్ సెషన్‌లో పీవీ సింధు, అనిల్ కుంబ్లే, పుల్లెల గోపిచంద్, గగన్ నారంగ్, జ్వాలా గుత్తా పాల్గొననున్నారు. క్రియేటివ్ సెషన్‌లో రాజమౌళి, రితేష్ దేశ్‌ముఖ్, సుకుమార్, గుణీత్ మోంగా, అనుపమ చోప్రా పాల్గొంటారు.

# గాంధీ నెహ్రూలపై దుష్ప్రచారం

మొదటి పేజీ తరువాయి

మహాత్మాగాంధీ, జవహర్ లాల్ నెహ్రూ టార్గెగా బీజేపీ నేతలు విష ప్రచారం చేస్తున్నారని కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గాంధీ, నెహ్రూలపై విష ప్రచారం చేయాలని మొదటి నుంచి ప్రయత్నిస్తున్నారని ధ్వజమెత్తారు. గాంధీపై బీజేపీ నాయకులు విషప్రచారం చేస్తుంటే బీజేపీ నేతలపై ప్రజలు తిరగబడుతున్నారని.. దీంతో గాంధీనీ కాకుండా ఇప్పుడు నెహ్రూపై విష ప్రచారం చేస్తున్నారని ఫైర్ అయ్యారు. ప్రజల్లోకి బ్యాంక్ సేవలు తీసుకువచ్చిందే

ఇందిరాగాంధీ అని గుర్తు చేశారు. చరిత్రను రూపుమాపాలని బీజేపీ నాయకులు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. శనివారం గాంధీభవన్‌లో జగ్గారెడ్డి మీడియాతో మాట్లాడారు. 'నెహ్రూ కుటుంబం ఎప్పుడూ కుట్రా రాజకీయాలు చేయలేదు. దేశానికి స్వాతంత్ర్యం తీసుకురావడం కోసమే నెహ్రూ కుటుంబం పని చేసిందన్నారు. దేశ ప్రజలు స్వేచ్ఛగా ఉండాలని నెహ్రూ కుటుంబం శాంతియుత పోరాటం చేసి స్వాతంత్ర్యం తీసుకువచ్చారు. స్వాతంత్ర్యం తీసుకువచ్చింది గాంధీనే.. ఇది చరిత్ర.. దీనిని ఎవరూ మార్చలేరు. అప్పుడు బీజేపీ లేదు కదా అందుకే నెహ్రూ కుటుంబంపై విమర్శలు చేస్తున్నారు. నెహ్రూ ప్రధాని కావాలని స్వాతంత్ర్యం పోరాటం చేయలేదు. నెహ్రూ ప్రధానిగా ఉండాలని ప్రజలు కోరుకున్నారు. ఆయన ప్రధాని అయిన తర్వాత ప్రణాళిక బద్దంగా ఆర్థిక పురోగతికి ప్రాధాన్యం ఇచ్చారని జగ్గారెడ్డి వ్యాఖ్యానించారు. 'లౌకిక వాదాన్ని నెహ్రూ విశ్వసించేవారని.. వారి త్యాగాలను మరిపించడానికి బీజేపీ నేతలు చెడు ప్రచారం చేస్తున్నారు. రాహుల్ గాంధీ కుటుంబంపై కావాలని బీజేపీ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారు.

# విదేశీ చట్టాలను మనదేశంలో ఎలా తెస్తారు

మొదటిపేజీ తరువాయి

ప్రపంచంలోనే అత్యంత కుబేరులు భారతదేశంలో ఉన్నారని, అలాగే అత్యంత పేదరికం కూడా ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. 'ప్రపంచమే కుగ్రామం' అనే పేరుతో అమెరికా, ఐరోపాలో తెచ్చిన చట్టాలను ఇక్కడ తెస్తే కుదరదని హెచ్చరించారు. ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్లలో భాగంగా కొత్త సంస్కరణలు తెస్తున్నారని, అయితే.. సామాజిక స్థితులను పరిగణనలోకి తీసుకోకుండా ఏ చట్టాలు తెచ్చినా వాటిపై తిరగబడాల్సిందేనని కేటీఆర్ హెచ్చరిక చేశారు. తెలంగాణ భవన్‌లో కార్మిక సంఘాల రౌండ్ టేబుల్ మీటింగ్‌లో కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. సోనియా గాంధీ ఢిల్లీలో వ్యతిరేకించిన బిల్లును, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎలా అమలు చేస్తుందని కేటీఆర్ ప్రశ్నించారు. ఇక్కడి నుంచే పోరాటాన్ని మొదలుపెడదామని పిలుపునిచ్చారు. ఢిల్లీలో కేంద్ర కార్మిక మంత్రిని, పార్లమెంటు స్టాండింగ్ కమిటీ సభ్యులను కలుద్దామని.. లేబర్ కోడ్‌ల అమలు ఆపేదాకా అసెంబ్లీ, మండలి సమావేశాలు స్తంభింపజేస్తామని అన్నారు. దీనిపై వరంగల్‌లో తదుపరి రౌండ్ టేబుల్ మీటింగ్ నిర్వహిస్తామని తెలిపారు. దేశంలో 92శాతం మందికి తెల్ల రేషన్ కార్డులు ఉన్నాయని తెలిపారు. సిరిసిల్ల చేనేత కార్మికులను ఆదుకునేందుకు పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రూ.3,500 కోట్ల మేర బతుకమ్మ చీరల తయారీకి కేసీఆర్ ఆర్డర్ ఇచ్చారని గుర్తు చేశారు. అయితే, కొందరు పిచ్చోళ్లు తెలియక ఏదేదో మాట్లాడుతున్నారని విమర్శలు గుప్పించారు. తాము ప్రతిపక్షంలో ఉన్నా నేత కార్మికులు ఆత్మహత్యలు చేసుకుంటే కేసీఆర్ చలించిపోయి పార్టీ తరఫున ఆర్థిక సాయం చేశారన్నారు. కనీసం పాలకుల్లో చలనమైనా వస్తుందని కేసీఆర్ సాయం చేశారని చెప్పుకొచ్చారు. నాలుగు దశాబ్దాల క్రితం చైనా జీడీపీ మనకన్నా తక్కువగా ఉండేదని, ఇప్పుడు మనది నాలుగు ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థ అయితే, చైనాది అరవై ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థని కేటీఆర్ తెలిపారు. చైనా ఎప్పటికప్పుడు ప్రజలకు అనుగుణంగా నూతన విధానాలు తీసుకురాబట్టే ఫలితాలు సాధించిందన్నారు. అన్నింటికీ ముందు.. పోరాడే పార్టీకి పార్లమెంట్‌లో తగిన సీట్లు ఇవ్వడమే కారణమన్నారు. లోక్‌సభలో బీఆర్ఎస్‌కు ప్రాతినిధ్యం లేకపోవడం వల్ల కాంగ్రెస్, బీజేపీలు కలిసి ఇలాంటి చట్టాలను తెస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. మోనోపోలీ వల్ల ఎలాంటి అనర్థం జరుగుతుందోనన్నారు. ఇండిగో విమానయాన సంస్థ వల్ల ప్రయాణికులకు ఐదు రోజులుగా జరిగిన అసౌకర్యం ప్రత్యక్ష ఉదాహరణ అని పేర్కొన్నారు. ఐదు రోజుల్లో వెయ్యి విమానాలు రద్దయ్యాయన్నారు. కేంద్ర ప్రభుత్వం.. పోర్టులు, ఎయిర్ పోర్టులు, ఇతర మౌలిక సదుపాయాల సంస్థలు కొంతమంది చేతుల్లో పెట్టడం వల్ల ఇలాంటి ఉపద్రవాలు వస్తున్నాయని అన్నారు. శ్రమదోపిడీ వల్లే ఇదంతా జరిగిందని మండిపడ్డారు. ఇండిగో ఒత్తిడికి కేంద్రమే తలొగ్గింది తప్ప, ఇండిగో తగ్గలేదన్నారు.కేంద్రం ఐదు రోజుల తర్వాత స్పందించడం వల్ల ఎయిర్ పోర్టులు బస్ స్టేషన్లు, రైల్వేస్టేషన్లుగా మారాయన్నారు. కొత్త లేబర్ కోడ్‌లు అమల్లోకి వస్తే ఇండిగో వల్ల జరిగిన అసౌకర్యం మిగతా రంగాలకు విస్తరిస్తుందని, ఇప్పుడు ఏ ఎన్నికలు లేవని, బీఆర్‌టీయూ ఎవరితోనైనా పని చేయొచ్చని వివరించారు. లేబర్ కోడ్‌లు రాష్ట్రంలో అమలు చేయకుండా అడ్డుకుంటే దేశానికి దిక్సూచి అవుతుందన్నారు. లేబర్ కోడ్‌ల అమలు ఆపేదాకా అసెంబ్లీ, మండలి సమావేశాలు స్తంభింపజేస్తామని పిలుపునిచ్చారు. వరంగల్‌లో తదుపరి రౌండ్ టేబుల్ మీటింగ్ నిర్వహిస్తామని మాజీ మంత్రి కేటీఆర్ తెలిపారు

# డీప్‌ఫేక్‌ను నియంత్రించేలా లోక్‌సభలో బిల్లు

మొదటి పేజీ తరువాయి

ప్రస్తుత కృత్రిమమేధ యుగంలో చాలామంది ఎదుర్కొంటున్న అతిపెద్ద సమస్యల్లో డీప్‌ఫేక్ కూడా ఒకటి. ఈ డీప్‌ఫేక్ నియంత్రణకు సంబంధించిన బిల్లు లోక్‌సభ ముందుకువచ్చింది. ఇలాంటి కంటెంట్ కట్టడికి అవసరమైన లీగల్ ఫ్రేమ్‌వర్క్‌ను రూపొందించేలా ప్రైవేట్ మెంబర్ బిల్లును ప్రతిపాదించారు. శివసేన ఎంపీ శ్రీకాంత్ శిందే ఈ డీప్‌ఫేక్ బిల్లును ప్రవేశపెట్టారు. ఇలాంటి కంటెంట్ రూపొందించేందుకు వ్యక్తుల నుంచి ముందస్తు అనుమతి తప్పనిసరి చేయాలన్నారు. 'వేధింపులు, మోసం, తప్పుడు సమాచారం కోసం డీప్‌ఫేక్‌ను దుర్వినియోగం చేయడం పెరిగిపోయింది. దీని నియంత్రణకు సంబంధించి వెంటనే చర్యలు చేపట్టాలి' అని శిందే అన్నారు. దురుద్దేశంతో ఇలాంటి కంటెంట్‌ను సృష్టించినా లేదా ఫార్వర్డ్ చేసినా అలాంటివారికి శిక్షలు పడాలన్నారు. వ్యక్తిగత గోప్యత, జాతీయ భద్రతగురించి ప్రస్తావించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ శరవేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో డీప్‌ఫేక్ (%ణవవజూట్ఖుఎవ%) టెక్నాలజీ సామాన్యుల నుంచి సెలబ్రిటీల వరకూ అందరినీ కలవరపెడుతోంది. ఈ డీప్‌ఫేక్‌ను ఉపయోగించి సైబర్ నేరగాళ్లు తేలికగా మోసాలకు పాల్పడుతున్నారు. ప్రధాని మోదీ కూడా గతంలో దీనిపై ఆందోళన వ్యక్తంచేశారు. డీప్‌ఫేక్ వీడియోలు సమాజానికి పెనుముప్పుగా మారుతున్నాయని వ్యాఖ్యానించారు.

# అమెరికా ప్రమాదంలో హైదరాబాద్ యువతి మృతి

మొదటి పేజీ తరువాయి



హైదరాబాద్,అమెరికాలో చోటుచేసుకున్న అగ్ని ప్రమాదంలో తెలుగు యువతి ఉడుముల సహజా రెడ్డి ప్రాణాలు కోల్పోయింది. ఉన్నత చదువుల కోసం నాలుగేళ్ల క్రితం అమెరికా వెళ్లిన ఆమె అనుకోని విధంగా చనిపోయింది. గురువారం రాత్రి ఈ విషాదం చోటుచేసుకుంది. స్టేషన్‌ఘన్‌పూర్ మండలం సముద్రాల ప్రాంతంలోని గుంటూరుపల్లికి చెందిన ఉడుముల జయాకర్ రెడ్డి, శైలజ భార్యాభర్తలు. జయాకర్ రెడ్డి టీసీఎస్‌లో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్నారు. శైలజ బచ్చన్నపేట మండలంలో ఎస్జీటీగా పని చేశారు. జయాకర్ కుటుంబం కొన్నేళ్ల క్రితం హైదరాబాద్‌కు వచ్చి సెటిల్ అయింది.జోడిమెట్లలో నివాసం ఉంటోంది. జయాకర్ దంపతులకు ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. పెద్ద కూతురు సహజారెడ్డి 2021లో ఎంఎస్ చదవటం కోసం అమెరికాకు వెళ్లింది. అలబామా యూనివర్సిటీలో ఉన్నత విద్యను అభ్యసిస్తున్న 13 మంది విద్యార్థులు బర్మింగ్‌హామ్‌లోని అపార్ట్‌మెంట్ కాంప్లెక్స్‌లో ఉంటున్నారు.13 మందిలో ఉడుముల సహజా రెడ్డి కూడా ఉంది. భారత కాలమానం ప్రకారం గురువారం రాత్రి అపార్ట్‌మెంట్ కాంప్లెక్స్‌లో అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. మంటల్లో చిక్కుకున్న సహజారెడ్డి అక్కడికక్కడే చనిపోయింది. అధికారులు ఆమె మరణ వార్తను జోడిమెట్ల వెంకటాపూర్ రోడ్డులోని శ్రీనివాస కాలనీలో నివాసం ఉంటున్న ఆమె తల్లిదండ్రులకు తెలియజేశారు. సహజారెడ్డి మరణ వార్త తెలిసి కుటుంబం శోక సంద్రంలో మునిగిపోయింది. అమెరికాలోని భారత ఎంబసీ సహజారెడ్డి మరణంపై దిగ్భ్రాం÷-రతి వ్యక్తం చేసింది. ఆమె కుటుంబసభ్యులకు సానుభూతి తెలియజేసింది. వారితో సంప్రదింపులు జరుపుతోంది. అవసరమైన సాయం అందిస్తామని తెలిపింది.

## పుష్పగిరి కంటి ఆసుపత్రి సికింద్రాబాద్లో ఉచిత శస్త్ర చికిత్స చేయించుకున్న వారికి భద్రాచలం మారుతి నర్సింగ్ కాలేజీలో ఉచిత కళ్ళజోళ్ళ పంపిణీ.

జన సముద్రం న్యూస్ డిసెంబర్ 6
బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం





లైన్స్ క్లబ్, రెడ్ క్రాస్, మారుతి నర్సింగ్ కాలేజ్ ,స్థానిక స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో2025 సంవత్సరంలో 16 సార్లు కంటి వైద్యపరీక్షలు నిర్వహించి 600 మందికి పైగా పేషెంట్లను కంటి ఆపరేషన్ల నిమిత్తం సికింద్రా బాద్ లోని పుష్పగిరి కంటి ఆసుపత్రికిపంపించడం జరిగింది. దప,దపాల వారీగా శస్త్ర చికిత్సల కోసం పుష్పగిరి కంటి ఆసుపత్రికి వచ్చిన 600 మందికి పైగా పేషెంట్లకు ఉచిత కంటి ఆపరేషన్లు నిర్వహించి. ఆపరేషన్లు చేయించుకున్న వారికి ఆరు6 వారాల పాటు ఉపయోగించుకోవడానికి ఉచిత మందులు కూడా ఆస్పత్రి వారు పేషెంట్లకు ఉచితంగా పంపిణీ చేయడం కూడా జరిగింది. ఆపరేషన్లు చేయించుకున్న వారిలో ఆర్థికంగా వెనుకబడిన బడుగు బలహీన వర్గాలు, ఆదివాసీలకు చెందినవారు అధికంగా ఉండడం విశేషం. శనివారం మారుతి నర్సింగ్ కాలేజీలో నిర్వహించిన శిబిరంలో ఉచిత కంటి ఆపరేషన్లు చేయించుకున్న వారికి కళ్ళజోళ్ళు ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన డాక్టర్ ఎస్. ఎల్. కాంతారావు ప్రసంగిస్తూ కంటి పరీక్షలు, కంటి ఆపరేషన్లు జయప్రదంగా నిర్వహించడానికి రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా కలెక్టర్, పివో ఐ టి డి ఏ, ఆర్డీవో, రవాణా శాఖ,వైద్య శాఖ అధికారులు, స్వచ్ఛంద సంస్థలు,సహకారం అందించడం వల్లనే ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించగలిగామని తెలియజేస్తూ వారికి ధన్యవాదాలు తెలిపారు. ముఖ్య అతిథిగా శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవస్థానం కార్యనిర్వహణాధికారి శ్రీ దామోదర్ రావు హాజరయ్యారు. అతిథులుగా, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డి. సి.హెచ్.ఎస్ శ్రీ బి. రవిబాబు, శ్రీ సిద్దులు, శ్రీమతి కమల రాజశేఖర్, కురిచేటి. శ్రీనివాస్, గోళ్ళ. భూపతి రావు, చారు గుండ్ల. శ్రీనివాస్ గట్టు. వెంకటాచార్య .శ్రీ రాజారెడ్డి, శ్రీ బి వెంకటరెడ్డి, వెంకన్న యాదవ్, నర్సింగ్ కాలేజ్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. ఉచిత కంటి ఆపరేషన్లు నిర్వహించిన నిర్వాహకులకు, ఉచిత కంటి ఆపరేషన్లు చేయించుకున్న వారు ఉచిత కళ్ళజోళ్ళు పొందిన వారు ధన్యవాదాలు తెలియజేశారు.

## భారత దేశానికి రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడు డా. బి.ఆర్. అంబేద్కర్,

- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,

జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ డిసెంబర్ 6:





భారతదేశానికి మహోన్నతమైన రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడు డా. బి.ఆర్. అంబేద్కర్ అని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకుని జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన వేడుకలకు మంచిర్యాల జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు చాతరాజుల దుర్గాప్రసాద్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, జిల్లా వయోజన విద్యాధికారి పురుషోత్తం నాయక్, జిల్లా సహకార అధికారి హనుమంత రెడ్డి, కలెక్టరేట్ పరిపాలన అధికారి పిన్న రాజేశ్వర్, ఇతర అధికారులతో కలిసి హాజరై అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి 2 నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య వ్యవస్థ కలిగిన భారత దేశానికి రాజ్యాంగం అందించారని, మొదటి కేంద్ర న్యాయ శాఖ మంత్రిగా విశిష్ట సేవలు అందించారని తెలిపారు. సంఘసంస్కర్తగా అంటరానితనాన్ని రూపుమాపేందుకు కృషి చేశారని, న్యాయవాదిగా, అధ్యాపకుడిగా, ఆర్థికవేత్తగా నిన్ను పదవులను దేశానికి సేవలు అందించారని తెలిపారు. దేశానికి విశేష సేవలు అందించినందుకు అత్యున్నత పౌర పురస్కారం భారతరత్న తో గౌరవించడం జరిగిందని, దేశ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని తెలిపారు. మహనీయుల ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యత నిర్వర్తించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగాన్ని రక్షించుకోవాలి

- డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలి
- ఉత్సవాల కమిటీ అధ్యక్షుడు పాక రమేష్ యాదవ్

ఎల్కతుర్తి డిసెంబర్ 06 (జనసముద్రం)



ఎల్కతుర్తి మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలి వద్ద డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 69వ వర్ధంతిని బహుజన మహనీయుల జయంతి, వర్ధంతి ఉత్సవ కమిటీ అధ్యక్షుడు పాక రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ప్రపంచ మేధావి భారత దేశ రాజ్యాంగ నిర్మాత స్త్రీల హక్కుల కోసం మంత్రి పదవి వదలిన దీనశాలి ప్రముఖ భారతీయ న్యాయవాది ఆర్థిక శాస్త్రవేత్త రాజకీయ నేత సంఘ సంస్కర్త అంటరానితనం కుల నిర్మూలన కోసం ఎంతో కృషి చేశాడు. స్వతంత్ర భారతదేశపు మొట్టమొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రి బిసి, ఎస్సీ, ఎస్టి, మైనారిటీ, ఓసి, సంబంధ వర్గాల ప్రజలకు హక్కులు కల్పించిన మహనీయులు అంబేద్కర్ పరమవదించిన రోజు అంటే బహుజన ప్రజలు అంధకారములోకి వెళ్ళిన రోజు భారత రాజ్యాంగం గాని రక్షించుకోవడమే అంబేద్కర్ కు అసలైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సుకినే సంతాజి, సిపిఐ పార్టీ మండల కార్యదర్శి శనిగరపు రాజు కుమార్, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా నాయకులు శనిగరపు వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ జిల్లా నాయకులు బొల్లె పోగు డాక్టర్ రమేష్ బాబు, అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షుడు గొర్రె తామస్, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి శనిగరపు రాజన్న, తూముల సదానందం, అంబాల స్వామి, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గుడెల్లి నవీన్ కుమార్, సురేందర్, పున్నం, తదితరులు పాల్గొన్నారు

## ప్రజలందరూ నిర్భయంగా తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి డిఎస్పీ రెహమాన్

- కొత్తగూడెం సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్

జనసముద్రం న్యూస్ డిసెంబర్:06




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు చుంచుపల్లి రామాలయం నుండి బైపాస్ రోడ్డు వరకు కొత్తగూడెం సబ్ డివిజన్ ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్ ను నిర్వహించారు పంచాయితీ ఎన్నికల సందర్భంగా జరగనున్న పోలింగ్ నకు ప్రజలంతా హాజరై తమ ఓటు హక్కు ను నిర్భయంగా వినియోగించుకునేందుకు సబ్ డివిజన్ పరిధిలోని అన్ని పోలింగ్ కేంద్రాలలో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లను చేసినట్లు డిఎస్పీ రెహమాన్ తెలిపారు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా అన్ని విధాల చర్యలు చేపడుతున్నామని అన్నారు ప్రజలలో ఆత్మస్థైర్యాన్ని నింపేందుకే పోలీసుల ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్ ల ను నిర్వహించడం జరుగుతుందని అన్నారు మద్యం నగదు ఇతర వస్తువుల ద్వారా ఎవరైనా ఓటర్లను ప్రలోభపెడుతున్నట్లు తమ దృష్టికి వస్తే ఎన్నికల నియమావళి ప్రకారం వారిపై కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు శాంతిభద్రతలకు విఘాతం కలిగించే విధంగా ఎవరైనా ప్రవరిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు ఈ ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమంలో సుమారుగా అధికారులు సిబ్బంది కలిసి మొత్తం100 మంది పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో కొత్తగూడెం సబ్ డివిజన్ అధికారులంతా పాల్గొన్నారు

## మొహబ్బత్ నగర్ గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తా.

- సర్పంచ్ అభ్యర్థి వర్త్యావత్ రాజు నాయక్.

మహేశ్వరం, డిసెంబర్ 6, జనసముద్రం న్యూస్:



మొహబ్బత్ నగర్ గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పరుస్తానని సర్పంచ్ అభ్యర్థి వర్త్యావత్ రాజు నాయక్ తెలిపారు. ఈనెల 17న జరిగే సర్పంచ్ ఎన్నికలలో భారీ మెజారిటీతో గెలిపించి గ్రామ అభివృద్ధికి సహకరించాలని ఆయన ఓటర్లను కోరారు. గ్రామంలో అన్ని కుల సంఘాలకు అండగా ఉండి గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. గ్రామంలో మంచినీరు, రోడ్లు, విద్యుత్, విద్య వైద్యానికి పెద్దపీట వేయడం జరుగుతుందని ఆయన అన్నారు. తుమ్మలూరు మొహబ్బత్ నగర్ రోడ్డును శరవేగంగా చేపడతానని ఆయన పేర్కొన్నారు.

## భారత రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలీ

కోరుట్ల నియోజకవర్గం జనసముద్రం న్యూస్ డిసెంబర్ 06




మెట్ పల్లి కాంగ్రెస్ పార్టీ పట్టణ మాజీ అధ్యక్షులు మహమ్మద్ ఖుతుబొద్దిన్ పాషా భారత రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని మెట్ పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు మహమ్మద్ ఖుతుబొద్దిన్ పాషా అన్నారు. శనివారం మెట్ పల్లి పట్టణంలో మండల పరిషత్ కార్యాలయ సమీపంలో గల అంబేద్కర్ పార్కులో అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు అనంతరంమెట్ పల్లి కాంగ్రెస్ పార్టీ పట్టణ మాజీ అధ్యక్షులు ఖుతుబొద్దిన్ పాషా మాట్లాడుతూ ప్రపంచంలోనే భారతదేశంలో అతిపెద్ద రాజ్యాంగం అమలు అవుతుందని అన్నారు. ఇది ప్రతి భారతీయుడు గర్వించ దగ్గ విషయమని అన్నారు. భారత రాజ్యాంగం అమలులోకి వచ్చినప్పటి నుంచి దేశ పాలన సుభిక్షంగా జరుగుతుందని అన్నారు. అన్ని వర్గాల ప్రజలకు అవసరమైన హక్కులు కల్పించబడ్డాయి అన్నారు. ప్రతీ ఒక్కరూ రాజ్యాంగాన్ని అనుసరిస్తూ రాజ్యాంగం సక్రమంగా అమలు అయ్యే విధంగా సహకరించాలని కోరారు.

## ప్రచారంలో దూసుకుపోతున్న కాంగ్రెస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి జక్కు సుష్మా భూమేష్

- "ఆశీర్వదించండి..అభివృద్ధిలో పట్టణ గ్రామాన్ని మరింత ముందుకు తీసుకెళ్తా
- జక్కు భూమేష్

ఖానాపూర్ నియోజకవర్గం జన సముద్రం న్యూస్ డిసెంబర్ 06





జన్నారం మండల కేంద్రంలోని పొనకల్ పట్టణ గ్రామ పంచాయతీ గ్రామానికి బడుగు బలహీన వర్గాలకు ఎన్నో సేవలు అందించి.. మళ్లీ పొనకల్ మేజర్ గ్రామపంచాయతీ బరిలో నిలిచిన జక్కు సుష్మా భూమేష్ ను పొనకల్ పట్టణ ప్రజల ఆశీర్వాదాలతో మరోసారి గ్రామాభివృద్ధి కోసం ఇప్పుడు ముందుకు వచ్చారు. శనివారం రోజున పొనకల్ స్థానిక సర్పంచ్ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో గ్రామస్తుల మధ్య మాట్లాడుతూ... పొనకల్ పట్టణ ప్రజల శ్రేయస్సు గ్రామాన్ని అభివృద్ధి మార్గంలో దూసుకెళ్లించే సమయమొచ్చింది.నాకు మీరు ఇచ్చిన ప్రేమ,ఆదరణ నన్ను ప్రజాసేవ వైపుకు నడిపిస్తోంది. నన్ను ఆశీర్వదించండి. ఐదు సంవత్సరాలు చేసిన సేవను గుర్తించుకొని నాకు ఓటు వేయాలని కోరారు. గెలిచిన తర్వాత పొనకల్ పట్టణ గ్రామ పంచాయతీని మరింత అభివృద్ధి వైపు నడిపేలా సందిగ్ధ మార్గాన్ని తీసుకుంటానని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో జక్కు సుష్మా భూమేష్ తో పాటుగా జన్నారం మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఏకగ్రీవంగా ఎన్నికైన సర్పంచ్ ను అభినందించిన జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్

జగిత్యాల డిసెంబర్ 06 జన సముద్రం జిల్లా ప్రతినిధి



జగిత్యాల అర్బన్ మండలం అంబారిపేట గ్రామ సర్పంచ్ గా గోడిసెల గంగాధర్ ఏకగ్రీవంగా ఎన్నిక కాగా జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్. సంజయ్ కుమార్ ని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలవగా గంగాధర్ ను శాలువాతో సత్కరించి అభినందించిన జగిత్యాల శాసనసభ్యులు డా.సంజయ్ కుమార్ ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర ఆలయ ఛైర్మెన్ తక్కురీ మల్లేశం,చెట్పల్లి సుధాకర్,ప్రభాత్ సింగ్ ఠాగూర్,కత్రోజ్ గిరి,రామకృష్ణ రెడ్డి,ఏనుగుల రాజు,తదితరులు పాల్గొన్నారు.

## మహనీయుడికి విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించిన జగిత్యాల శాసనసభ్యులు

జగిత్యాల డిసెంబర్ 06 జన సముద్రం జిల్లా ప్రతినిధి



భారత రాజ్యాంగ నిర్మాత,భారతరత్న డా. బి. ఆర్ అంబేద్కర్ గారి వర్ధంతి సందర్భంగా జగిత్యాల తహసిల్ చౌరస్తా లో మహనీయుడికి విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించిన జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్
ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ లు గిరి నాగభూషణం అడువల జ్యోతి లక్ష్మణ్ కమిషనర్ స్పందన అంబేద్కర్ సంఘ సభ్యులు,పట్టణ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతి

**6 డిసెంబర్జన సముద్రం సికింద్రాబాద్**

TGSRTC రాణిగంజ్ డిపోలో గల భారత రాజ్యాంగ నిర్మాత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి 69 వ వర్ధంతి సందర్భంగా ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిపో మేనేజర్ ఏ శ్రీధర్ సీఐ ఆర్ జి అల్లి గారు A M F గోవిందు శ్రీనివాసరావు మల్లయ్య కంట్రోలర్సుద్దాల సురేష్ ఎన్ శ్రీనివాస్ జయమ్మ కండక్టర్ సిహెచ్ సంపత్ కే శంకర్ డ్రైవర్ ధర్మేందర్ కండక్టర్69వ వర్ధంతి సందర్భంగా మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారు భారతదేశం ప్రజలని ఇంకా వంద సంవత్సరాలు రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని రాజ్యాంగంలో పొందుపరిచినటువంటి హక్కులని అనుభవించాలని ఆయన ఉన్నప్పుడు ఆలోచించేవారు అంతేకాకుండా ఈరోజు భారత



రాజ్యాంగాన్ని ఇక్కడున్న రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు రాజ్యాంగం హక్కుల్ని కాలరాస్తూ ప్రజల్ని అరిగోసపెడుతున్నటువంటి పరిస్థితి కాబట్టి బహుజనులు ఏకమై రాజ్యాంగాన్ని



కాపాడుకుంటే రేపు రాబోయే రోజులలో మరి వారు ముందుకెళ్లే అవకాశం ఉంటుందని గట్టి నమ్మకంతో చెబుతున్నటువంటి విషయాన్ని భారతదేశంలో జరుగుతున్నటువంటి అన్యాయాలని మనమే అరికట్టాలని ప్రజలు ఏకం కావాలని మనస్ఫూర్తిగా తెలియజేస్తున్నాను ఇట్లు జై భీమ్ జై భారత రాజ్యాంగం

# ప్రజలకు ప్రభుత్వ సేవలను పారదర్శకంగా అందించాలి ,

- **మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్**
**డిసెంబర్ 6, 2025:**

కేంద్ర, రాష్ట్ర, ప్రభుత్వాలు అందించే సంక్షేమ, అభివృద్ధి సేవలను పొందడం ప్రతి భారత పౌరుడి హక్కు అని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో అవినీతి నిరోధక శాఖ డి.ఎస్.పి. జి.మధు, ఇన్స్పెక్టర్ లు ఎం.స్వామి, ఎన్.కిరణ్ రెడ్డి,



కలెక్టరేట్ పరిపాలన అధికారి పిన్న రాజేశ్వర్ లతో కలిసి గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ అంతర్జాతీయ అవినీతి నిరోధక దినోత్సవం పురస్కరించుకొని ఈ నెల 3వ తేది నుంచి 9వ తేదీ వరకు మంచిర్యాల జిల్లాలో అవినీతి నిరోధక శాఖ ఆధ్వర్యంలో వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ సేవలను పొందడం ప్రతి పౌరుడు హక్కు అని, దేశ పౌరులకు పారదర్శకంగా ప్రభుత్వ సేవలను అందించేందుకు ప్రతి ఒక్కరూ సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఎవరైనా ప్రభుత్వ ఉద్యోగి లంచం అడిగితే 1064 నంబర్ కు డయల్ చేసి ఫిర్యాదు చేయవచ్చని, ఫిర్యాదు దారుల వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సాయి ఈశ్వరాచారి ఆత్మహత్య చేసుకోవడం దురదృష్టకరం

- **ఆయన కుటుంబానికి ప్రభుత్వం న్యాయం చేస్తుంది.**
- **బీసీలకు కాంగ్రెస్ ప్రభుత్వం న్యాయం చేస్తుంది. తొందరపడి ఆత్మహత్యలకు పాల్పడవద్దు**
- **సాయికుమార్ కుటుంబానికి ఉద్యోగం కోటి రూపాయలు ఆర్థిక సాయం చేయాలని విశ్వకర్మ సంఘాల వినతి**
- **టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్**

**యాదాద్రి భువనగిరి డిసెంబర్ 6**
**( జన సముద్రం న్యూస్ )**

బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని కోరుతూ సాయి ఈశ్వరా చారి ఆత్మహత్య చేసుకోవడం దురదృష్టకరమనీ, కాంగ్రెస్ పార్టీ బీసీలకు న్యాయం చేస్తుందని అందులో అనుమానం ఇటువంటి అనుమాన పడాల్సిన అవసరం లేదని టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. శనివారం నాడు కుటుంబ సమేతంగా యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకుని తిరిగి హైదరాబాదుకు బయలుదేరుతూ వివేరా ఓట్లల్లో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా స్వర్ణకార సంఘం, జిల్లా విశ్వ బ్రాహ్మణ సంఘం, సభ్యులు భువనగిరిలో ఈశ్వరాచారి మరణం పట్ల శ్రద్ధాంజలి ఘటిస్తూ ర్యాలీ నిర్వహించి ఆ కుటుంబంలో ఒకరికి ఉద్యోగాన్ని కల్పిస్తూ కోటి రూపాయల



ఆర్థిక సాయం అందజేయాలని కోరుతూ పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పిసిసి అధ్యక్షులు మాట్లాడుతూ చారి కుటుంబానికి ప్రభుత్వం న్యాయం చేస్తుందని తొందరపడి యువకులు రిజర్వేషన్ల విషయంలో ఇటువంటి అఘాయిత్యాల చర్యలకు పాల్పడవద్దని విజ్ఞప్తి చేశారు. బీసీలకు న్యాయం చేస్తున్నది ఒక కాంగ్రెస్ పార్టీ అన్నది బీసీ సోదరులు గుర్తించాలని ఆయన స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలనే లక్ష్యంతో అసెంబ్లీలో బిల్లు పాస్ చేసి కేంద్రానికి పంపిన విషయాన్ని పిసి సోదరులు గుర్తించాలని కోరారు. బీసీల పట్ల చిత్తశుద్ధి కలిగిన కాంగ్రెస్ పార్టీకి మాత్రమే ఉందన్నారు. తాను ఈరోజు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులుగా ఉన్నానంటే ఆ పార్టీ తనకు తెలిసినా అవకాశమని ఈ విధంగా పార్టీలో బీసీలకు అన్ని రకాల న్యాయం జరుగుతుందనేదానికి ఎన్నో ఉదాహరణలు ఉన్నాయన్నారు. తమ నాయకుడు రాహుల్ గాంధీ బీసీలకు అన్ని విధాలుగా అవకాశాలు కల్పించి న్యాయం చేయాలని ఇచ్చిన సూచన సలహాల మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారని తామంతా కూడా కలిసికట్టుగా బీసీలకు న్యాయం చేయడంలో నూటికి నూరు శాతం శక్తివంచలేకుండా కృషి చేస్తూ బీసీల



రాజకీయ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నామని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. ఈసీ రిజర్వేషన్ల కోసం ఆత్మహత్య చేసుకున్న ముఖ్యంగా ఈశ్వరాచారి జాతి విశ్వకర్మలు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు ఆయన కుటుంబానికి న్యాయం చేస్తామని విశ్వకర్మ నాయకులకు హామీ ఇచ్చారు. పిసిసి అధ్యక్షులకు జిల్లా స్వర్ణకార సంఘం, విశ్వకర్మ ఐక్య సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో జిల్లా స్వర్ణకార సంఘ అధ్యక్షులు కొండపర్తి బాలా చారి, ఉపాధ్యక్షులు సొల్లేటి గోవర్ధనాచారి, జిల్లా ఐక్య సంఘం అధ్యక్షులు దేవర కొండ నరసింహాచారి, భువనగిరి పట్టణ స్వర్ణకార సంఘం అధ్యక్షులు ఇటికాల దేవేంద్రాచారి, ప్రధాన కార్యదర్శి తంగేళ్లపల్లి శ్రీనివాసాచారి, కోశాధికారి మునిగంటి సాయికాంత్, ఆల్ ఇండియా సీసీ నెంబర్ కీసర శ్రీకాంత్, జిల్లా స్వర్ణకార సంఘ గౌరవ సలహాదారులు చిట్లోజు వెంకట్ నారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి తంగేళ్లపల్లి గిరిధరాచారి, విశ్వకర్మ ఐక్య సంఘం జిల్లా కార్యదర్శి నామోజు రాజు, జిల్లా ఐక్య సంఘం మీడియా ఇంచార్జ్ మహంకాళి సురేష్ చారి, తదితరులు ఉన్నారు.

# పదవ తరగతి లో 100 శాతం ఉత్తీర్ణకు ఆ ఉపాధ్యాయులు అహర్నిశలు కృషి

- **స్టడీ అవర్ లో పాఠశాల ఇన్ చార్జి ప్రధానోపాధ్యాయులు పి.చంద్రశేఖర్**

**జనసముద్రం జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి: 6 డిసెంబర్**

కరీంనగర్ జిల్లాలోని హుజురాబాద్ నియోజకవర్గం లో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలురు) జమ్మికుంట లో ప్రభుత్వ ఆదేశానుసారం సాయంత్రం వేళ 4:15 నుండి 5:15 వరకు రోజు వారిగా ఈ స్టడీ అవర్ కొనసాగుతుంది. దీనిలో భాగంగా శనివారం రోజున ఆంగ్లం (సబ్జెక్టు) స్టడీ అవర్ కొనసాగింది. పాఠశాల ఇన్ చార్జ్ ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్ పరిశీలన చేయడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల




ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు పి. చంద్రశేఖర్ మాట్లాడుతూ జమ్మికుంట బాలుర ఉన్నత పాఠశాలలో 100 శాతం ఉత్తీర్ణతకు పాఠశాల సిబ్బంది ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు అహర్నిశలు శ్రమ పడుతున్నారని పేర్కొన్నారు. సాయంత్రం 4 గంటల 15 నిమిషాల నుండి 5 గంటల పదిహేను నిమిషాల వరకు కొనసాగే ఈ స్టడీ అవర్ రోజువారి సబ్జెక్టుల వారిగా కొనసాగుతుంది. విద్యార్థినీ, విద్యార్థులు స్టడీ అవర్ లో చురుకుగా పాల్గొని విద్యపై ప్రత్యేక శ్రద్ధ కనబరచడం గమనార్హం. పట్టుదలతో విద్యార్థులు పఠనం కొనసాగిస్తూ భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆ దిశగా అడుగులు వేయాలని సూచించారు. ఈ స్టడీ అవర్ లో పాఠశాల ఇన్ చార్జి ప్రధానోపాధ్యాయులు పి. చంద్రశేఖర్ తో పాటు ఉపాధ్యాయినిలు కె.జ్యోతి, కె.లక్ష్మి, రాం.రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రులను విస్మరిస్తే జైలుకే జగిత్యాల ఆర్డీవో మధుసూదన్

**జగిత్యాల డిసెంబర్ 06 జన సముద్రం జిల్లా ప్రతినిధి**

వయోవృద్ధులైన తల్లిదండ్రులను పోషించాల్సిన భాద్యత పిల్లలదేనని విస్మరిస్తే జైలు శిక్ష జరిమానా తదితర చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జగిత్యాల డివిజన్ ఆర్డీవో,వయో వృద్ధుల ట్రిబ్యునల్ చైర్మన్ పి.మధుసూదన్ హెచ్చరించారు.శనివారం ఆర్డీవో ఛాంబర్లో వృద్ధుల నిరాధరణ కేసులను విచారించారు.జగిత్యాల రూరల్ మండలం గుల్లపేట గ్రామానికి చెందిన గుర్రాల రాజవ్వ,గొల్లపల్లి మండలం మల్లన్నపేట్ కు చెందిన



శేకుట గంగన్న, రాయికల్ మండలం అల్లీపూర్ కు చెందిన దాసరి లక్ష్మిబాయి,కొడిమ్యాల మండలం పూడూర్ కు చెందిన బేతేల్లి వసంత ల కొడుకులు,కోడళ్ళు, కూతుర్లను ఆర్డీవో విచారించారు. వయో వృద్ధుల తరపున సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ తన వాదనలు వినిపించారు. ఈ విచారణల్లో ఏవో.రవికాంత్, సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్,కౌన్సిలింగ్ అధికారులు పి.హన్మంత్ రెడ్డి,వెల్మల ప్రకాష్ రావు, ఎఫ్ఆర్వో కొండయ్య,సెక్షన్ సీనియర్ అసిస్టెంట్ కృష్ణార్చన, తదితరులు పాల్గొన్నారు.

## బీసీల రిజర్వేషన్లకు సాయి ఈశ్వర్ చారి ఆత్మ బలిదానం నిరసనగా యాదాద్రి భువనగిరి జిల్లా విశ్వబ్రాహ్మణుల నిరసన

- **సాయి ఈశ్వర్ చారి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి సాయి ఈశ్వరా చారి సతీమణికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలి**

**జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా**

బీసీల 42 శాతం రిజర్వేషన్ అమలుకై క్యూ న్యూస్ మల్లన్న ఆఫీస్ ముందు పెట్రోల్ పోసుకొని ఆత్మహత్య చేసుకున్న సాయి ఈశ్వర్ చారి కుటుంబాన్ని ఆదుకోవాలని సతీమణి కి ప్రభుత్వ ఉద్యోగం ఇప్పించాలని డిమాండ్ తో భువనగిరి పట్టణ స్వర్ణకార సంఘం అధ్యక్షుడు ఇటుకల దేవేందర్ చారి ఆధ్వర్యంలో భువనగిరి పట్టణం స్వర్ణకార సంఘం ప్రధాన కార్యదర్శి తంగేళ్లపల్లి శ్రీనివాసచారి కోశాధికారి మునిగంటి సాయికాంత్ ఆల్ ఇండియా సీసీ నెంబర్ శ్రీకాంతచారి యాదాద్రి



జిల్లాస్వర్ణకార సంఘం అధ్యక్షులు కొండపర్తి బాలాచారి తంగళ్లపల్లి గిరిధరచారి విశ్వకర్మ ఐక్య సంఘం దేవరకొండ నర్సింహా చారి చోళ్లేటి గోవర్ధన చారి విశ్వబ్రాహ్మణులతో పాటు అనేక కుల సంఘాల ముఖ్య నాయకులు పాల్గొని అమరవీళ్ల స్థూపం దగ్గర శ్రద్ధాంజలి ఘటించి సాయి ఈశ్వర్ చారి కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

## బిఎన్ తిమ్మాపురం కాంగ్రెస్ పార్టీ నూతన గ్రామ శాఖ అధ్యక్షుడిగా అన్నకు గణేష్ నియమాంకం పత్రం...

- **పార్టీ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్న పిన్నం శ్రీశైలం కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్**

**జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:**

బిఎన్ తిమ్మాపురం గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా అన్నపు గణేష్ గారిని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారి చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకోవడం జరిగింది ఇందులో భాగంగా గతంలో ఉన్నటువంటి





గ్రామ శాఖ అధ్యక్షులు పిన్నం శ్రీశైలం పార్టీ వ్యతిరేక కార్యక్రమాలు లో పాల్గొన్న సందర్భంగా వారిని పార్టీ నుంచి సస్పెండ్ చేయడం జరిగింది ఇకపై ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కి ఎవరైనా పార్టీకి వ్యతిరేక కార్యకలాపాలు పాల్పడితే వాళ్లకు వెంటనే క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని అన్నారు. వారిని సస్పెండ్ చేయడం జరుగుతుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ తరఫున అన్ని సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి సారథ్యంలో ముందుకు సాగుతామని కోరుతూ ఇట్టి నియామకానికి సహకరించిన ఎలిమినేటి కృష్ణారెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునికి మరియు మాజీ సర్పంచ్ అనురాధ నందు గంగాదేవి బాలరాజ్ జిన్నా పెద్దోళ్ల నరసింహ దంతూరు బాలయ్య బిచ్చల ఎల్లయ్య నల్ల మాస జాంగిర్ తదితర కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు నాయకులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

# ఎస్టిపిపిలో సింగరేణి డైరెక్టర్(ఈ&ఎం) ఎం, తిరుమల రావు పర్యటన,

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి డిసెంబర్ 6:**

జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ లో శనివారం రోజున సింగరేణి డైరెక్టర్(ఈ&ఎం)శ్రీ ఎం తిరుమలరావు పర్యటించడం జరిగింది. జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ పరిపాలన భవనంలో భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి వర్ధంతి కార్యక్రమము ఏర్పాటు చేయగా ముఖ్య అతిథిగా పాల్గొనీ అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించడం జరిగింది. ఈ కార్యక్రమము లో డైరెక్టర్(ఈ&ఎం) శ్రీ ఎం తిరుమలరావు , మాట్లాడుతూ భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు ఒక చిన్న కుటుంబంలో పుట్టి, ఎన్నో అవమానాలు ఎదుర్కొన్నప్పటికీ ఆయన ఎంతో కష్టపడి ఉన్నత చదువులు చదివారన్నారు. మన దేశానికి దిక్సూచిలాంటి రాజ్యాంగాన్ని అందించడం జరిగింది. అప్పట్లో వారు వివిధ దేశాలు తిరిగి వారి రాజ్యాంగాలను చదివి, మన భారత దేశానికి ఆమోదయోగ్యమైన రాజ్యాంగాన్ని రచించారు. ఇప్పటికి కొన్ని దేశాలు సరైన రాజ్యాంగం లేక అభివృద్ధి చెందలేకపోతున్నయన్నారు. మన భారత దేశము యొక్క రాజ్యాంగం చాలా ఆదర్శవంతంగా ఉందని విదేశాల్లో కూడా మన రాజ్యాంగంను అనుసరిస్తున్నారన్నారు. అంబేద్కర్ గారి జీవితాన్ని, ఆయన సాధించిన లక్ష్యాలను, ఆయన చేసిన పోరాటాన్ని, ఆయన త్యాగాన్ని గుర్తు చేసుకుంటూ ఆయన కలలు కన్నా సమ సమాజ నిర్మాణ స్థాపనకి ప్రతి ఒక్కరు కృషి చేయాలని, తద్వారా దేశం అభివృద్ధికై పాటుపడాలని అన్నారు.



మన సింగరేణి సంస్థ అనేది ఇంతకు ముందు బొగ్గు మీద ఆధారపడేది, బొగ్గు కొన్నాళ్ళకు అంతరించిపోతుంది మార్కెట్ పరంగా పోటీ తత్వం పెరిగింది, క్వాలిటీ బొగ్గు వినియోగదారులకు అందించాలి. సంస్థ మనుగడకు బొగ్గుతో పాటు ఇప్పుడు మనం పవర్ రంగంలో కూడా అడుగుపెట్టడం జరిగింది. మన రాష్ట్ర దేశ అవసరాలకు విద్యుత్ సరఫరా చేస్తున్నామన్నారు. మన సంస్థ బాగుంటేనే మనం కూడా బాగుంటామని తెలిపారు. కాబట్టి ప్లాంటును ఆటంకాలు లేకుండా నడిపించాలన్నారు. అధికారులు మరియు ఉద్యోగులు తారతమ్య భేదాలు, వర్గపోరు లేకుండా మంచిగా పని చేసుకోవాలని ఆదేశించారు. యాజమాన్యం నుండి కావాల్సిన సహాయ, సహకారాలు అందిస్తామన్నారు. అందరూ కలసికట్టుగా పని చేస్తేనే ప్లాంటు పనితీరు బాగుంటుందని, తద్వారా మన సంస్థ అభివృద్ధి చెందుతున్నదని తెలిపారు. అనంతరం అధికారులు, ఉద్యోగులు అంబేద్కర్ చిత్ర పటానికి పులు వేసి నివాళులర్పించడం జరిగింది.ఈ పర్యటనలో మూడో యూనిట్ నిర్మాణ పనులను పర్యవేక్షించారు. నిర్ణిత సమయంలో ప్లాంటు



పనులను పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. అందరూ కలసి పనిచేస్తేనే ఇది సాధ్యమవుతుందని తెలిపారు. ఎటువంటి ఇబ్బందులు ఉన్న యాజమాన్యం దృష్టికి తీసుకురావలన్నారు. ప్లాంటు నిర్మాణ విషయంలో యాజమాన్యం నుండి అన్ని రకాల సహకారం ఉంటుందని భరోసా ఇవ్వడం జరిగింది. అనంతరం అంబేద్కర్ గారి వర్ధంతి సందర్భంగా డైరెక్టర్(ఈ&ఎం) శ్రీ ఎం తిరుమలరావు , ఎస్టిపిపి లోని నర్సరీలో మొక్కను నాటడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఈడి ఎస్టీపీపీ శ్రీ సిహెచ్ చిరంజీవి , జిఎం ఎస్టిపిపి శ్రీ ఎం నరసింహారావు , జిఎం (పిసిఎస్,ఓ&ఎం) శ్రీ మదన్మోహన్ , సీఎంఓఏఐ ప్రెసిడెంట్ శ్రీ పంతులా , ఏఐటియుసి పిట్ సెక్రెటరీ శ్రీ సత్యనారాయణ , ఎజిఎం(ఫైనాన్సు) శ్రీ మురళీధర్ , ఎజిఎం (సోలార్) శ్రీ ఎస్ శ్రీనివాస్ , ఎజిఎం(ఈ & ఎం) శ్రీ సుధాకర్ రెడ్డి , ఎస్సి లైసన్ ఆఫీసర్ జనగామ శ్రీనివాస్ , ఎస్టి లైసన్ ఆఫీసర్ శ్రీ దేవేందర్ సింగ్ , బిసి లైసన్ ఆఫీసర్ శ్రీ వీరబ్రహ్మం , డీజీఎం(పర్సనల్) శ్రీ డి. కిరణ్ బాబు , మేనేజర్ ఫారెస్ట్ శ్రీమతి చంద్రమణి పాల్గొన్నారు.

# టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ స్వాగతం పలికిన కాంగ్రెస్ నాయకులు

- లక్ష్మీనరసింహస్వామి దర్శనానికి వెళ్తున్న మహేష్ కుమార్ గౌడ్ వివేరా హోటల్ లో ఘనంగా సన్మానం....

**జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:**

భువనగిరి కి విచ్చేసిన టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కుటుంబ సమేతంగా గారిని కలిసి తెలంగాణ ప్రఖ్యాతిగాంచిన పుణ్యక్షేత్రం శ్రీ యాదగిరి లక్ష్మీనరసింహస్వామి దర్శనానికి వెళ్తున్న మార్గమధ్యంలో భువనగిరి బైపాస్ వివేర హోటల్ లో కార్యకర్తలు స్వాగతం పలికి శాలువాతో ఘనంగా సన్మానించారు. టిపిసిసి అధ్యక్షులు అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో క్రమశిక్షణ గల సైనికులు లాగా కష్టపడి కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేసే వారికి గుర్తింపు ఉంటాయని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో నాయకులు కార్యకర్తలకు స్థానిక సంస్థల్లో కాంగ్రెస్ పార్టీ భారీ మెజార్టీతో గెలిపించాలని తెలిపారు .





కోఆర్డినేటర్ మెదక్ గజ్వేల్ భద్రాచలం కొత్తగూడెం పోత్నక్ ప్రమోద్ కుమార్ ,మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జాంగిర్, సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి పిట్టల బాలారాజు, మాజీ కౌన్సిలర్ ఇరపాక నరసింహ పడిగెల ప్రదీప్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు దర్గాయి హరి ప్రసాద్ డాకూర్ ప్రకాష్, గ్యాస్ చిన్న, పిన్నింటి స్టాన్లీ, కళ్యాణ్ అఖిల్ బాయ్, చారి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్ కేంద్రాలలో గ్రామాల్లో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు.

- డిసిపి ఎగుడు భాస్కర్

**ఖానాపూర్ నియోజకవర్గం జన సముద్రం న్యూస్ డిసెంబర్ 06**

జన్నారం మండల పరిధిలో జరగనున్న గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్ దశను పూర్తిగా శాంతియుతంగా, నిష్పాక్షికంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్టు రామగుండం కమిషనరేట్ మంచిర్యాల జిల్లా డిసిపి ఎగుడు భాస్కర్ శనివారం రోజున అంబేద్కర్ విగ్రహం వద్ద ఏర్పాటుచేసిన పోలీస్ కవాతు కార్యక్రమంలో తెలిపారు.రాష్ట్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం, ఎన్నికల ప్రవర్తన నియమావళిని కఠినంగా అమలు చేస్తామని డిసిపి స్పష్టం చేశారు. పోలింగ్ ప్రచారం సమయంలో ఎలాంటి అశాంతి, అవకతవకలు చోటుచేసుకోకుండా పోలీస్ అధికారులు, సిబ్బంది హై అలర్ట్‌లో ఉన్నట్టు తెలిపారు.

## పోలింగ్ కేంద్రాల్లో పటిష్ట బందోబస్తు:

మండలం లోని అన్ని నామినేషన్ కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీసులు బందోబస్తు ఏర్పాటు. చేస్తున్నామని ప్రతి కేంద్రం వద్ద ఎస్సై సీఐ , లు ప్రత్యక్ష పర్యవేక్షణ చేపట్టేలా చూసుకుంటామని పోలింగ్ కేంద్రం చుట్టూ 100 మీటర్ల పరిధిలో 163 బి ఎన్ ఎస్ ఎస్ సెక్షన్ అమల్లో ఉంటుంది. అనుమతి పొందిన అభ్యర్థులు మరియు వారి సహాయకులకు మాత్రమే ప్రవేశం.జనసమ్మర్ధం, అనవసర గుంపులు, అతి ఉత్సాహ చర్యలపై కఠిన చర్యలు.ఎన్నికల నియమావళి కఠినంగా అమలు చేస్తామని తెలిపారు ఎన్నికల షెడ్యూల్ ప్రకటించడంతో



కోడ్ అమలులోకి వచ్చినట్టు డి సి పి తెలిపారు.రాజకీయ పార్టీలు, అభ్యర్థులు, కార్యకర్తలు చట్టం ప్రకారం ప్రవర్తించావలెనీ. లేనియెడల వారిని తక్షణమే బైండోవర్ చేసి రానున్న ఎన్నికల్లో కూడా వారిని బాండవర్ చేసేలా చట్టాలు వచ్చాయని తెలిపారు.

## చెక్‌పోస్టులు&వాహన తనిఖీలు:

మండల సరిహద్దుల్లో మరియు ప్రధాన రహదారులపై చెక్‌పోస్టులు మరింత బలోపేతం. చేసేలా పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేశామని తెలిపారు.అక్రమ నగదు, మద్యం, నిషేధిత వస్తువుల రవాణాను అరికట్టేందుకు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసామన్నారు.నగదు మరియు విలువైన వస్తువులు తీసుకెళ్ళేటపుడు సంబంధిత రసీదు తప్పనిసరి..

## నివారణ చర్యలు :

గత ఎన్నికల్లో సమస్యలకు కి కారణమైన వ్యక్తులపై రెవెన్యూ అధికారుల సమక్షంలో బైండ్ఓవర్ చర్యలు. చేస్తామని వారు తెలిపారు.ట్రబుల్ మేకర్లు, రౌడీషీటర్లు, కేడీలపై ప్రత్యేక నిఘా ఉంటుందని అభ్యర్థులను రెచ్చగొట్టే విధంగా
వారిపై తక్షణమే చట్టరీత్యా కేసులు నమోదవుతాయని తెలిపారు.



## పర్యవేక్షణ & పెట్రోలింగ్:

మండలాల వారీగా ప్రత్యేక నిఘా బృందాలు. అనుమానాస్పద కదలికలు గమనించిన వెంటనే డయల్ 100, జిల్లా కంట్రోల్ రూమ్‌కి సమాచారం ఇవ్వాలని ప్రజలకు విజ్ఞప్తి.

## సోషల్ మీడియా నిఘా:

ఎన్నికల సమయంలో తప్పుడు సమాచారం, రెచ్చగొట్టే పోస్టులు, ద్వేషపూరిత కామెంట్‌లపై కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు.వాట్సాప్ గ్రూప్ అడ్మిన్‌లు బాధ్యత వహించాలి రూమర్లు పంచే వారిపై క్రిమినల్ కేసులు నమోదు. అయ్యే అవకాశాలు ఉన్నాయని వారు కూడా ఇలాంటి రూమర్లు చేయకుండా ఉండాలని కోరారు.అభ్యర్థులకు ముఖ్య సూచనలుఅనుమతి పొందిన వాహనాలే వినియోగించాలి.లౌడ్‌స్పీకర్ వాడకానికి ముందస్తు అనుమతి తప్పనిసరి. తీసుకోవాలనిర్యాలీలలో ప్రచారాలలో కుల–మత విభేదాలు రేకెత్తించేలా ఉండకూడదు అన్నారు.గ్రామపంచాయతీ ఎన్నికలు సజావుగా, శాంతియుత వాతావరణంలో నిర్వహించేందుకు పోలీసులకు సహకరించగలరని మంచిర్యాల జిల్లా డిసిపి ఎగుడు భాస్కర్ కోరారు.

# మానే ప్యానల్ గెలుపు కోరుతూఎమ్మెల్సీతాతా. మధు భద్రాద్రిలో విస్తృతప్రచారం.

**జన సముద్రం న్యూస్ డిసెంబర్ 6 బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం**

భద్రాచలం గ్రామపంచాయతీ ఎన్నికల్లో సిపిఎం,గోండ్వాన దండకారణ్యం పార్టీ, ఆదివాసి జేఏసీ మద్దతుతో బిఆర్ఎస్ బలపరుస్తున్న సర్పంచ్ అభ్యర్థి మానె. రామకృష్ణ, ఈ కూటమి వార్డు సభ్యుల విజయాలను కోరుతూ పట్టణంలోని 15,17 వార్డులో ఎమ్మెల్సీతాతా.మధు విస్తృత ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి ఓట్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ తాతా మధు మాట్లాడుతూ.. భద్రాచలం గ్రామ సర్పంచిగా అన్ని అర్హతలు ఉన్న మానే రామకృష్ణ గెలిచి తీరుతారని ఆయన జోష్యం చెప్పారు. ప్రజలకు సేవ చేసే వారిని ప్రజలు గెలిపించుకోవాలని ఎమ్మెల్సీ సూచించారు. ఆనాటి బిఆర్ఎస్ అమలు చేసిన సంక్షేమ పథకాలు ప్రజలకు ఎంతగా ఉపకరించాయో ఆయన గుర్తు చేశారు. ప్రస్తుత ప్రభుత్వ పాలన ఎంత అస్తవ్యస్తంగా ఉందో ప్రజలందరికీ తెలుసు అన్నారు. ఈనెల 11వ తేదీన జరిగే గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భారీ మెజార్టీతో బిఆర్ఎస్ కూటమిని గెలిపించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి మానే రామకృష్ణ,స్థానిక నాయకులు వార్డ్ అభ్యర్థులు తదితరులు పాల్గొన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో భద్రాచలం ఎమ్మెల్యే గెలుపు కోసం విస్తృత ప్రచారం నిర్వహించిన ఎమ్మెల్సీతాతా.మధు ప్రచారం నిర్వహించడంతో కూటమి సర్పంచ్ మరియు అభ్యర్థులు విజయం ఖాయమని టిఆర్ఎస్ లీడర్లు ప్రకటిస్తున్నారు.





# సుజాత నగర్ అంబేద్కర్ లో ఘనంగా అంబేద్కర్ 69 వ వర్ధంతి

**జనసముద్రం న్యూస్ డిసెంబర్:06**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండల కేంద్రంలో ఉన్న విగ్రహం వద్ద అంబేద్కర్ 69వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు ఈ సందర్భంగా వర్ధంతి తోపాటు విగ్రహ ఏర్పాటు చేసి మూడవ వార్షికోత్సవ సభ ను నిర్వహించారు ఈ సభ ప్రముఖ అంబేద్కర్ వాది వేల్పుల భాస్కర్ అధ్యక్షతన జరిగింది ఈ సందర్భంగా పాల్గొన్న అంబేద్కర్ వాదులు మాట్లాడుతూ ఈ దేశ సమస్త జీవరాశికి సమాన హక్కులు రాసిన రాజ్యాంగం ద్వారా అందించిన మహానుభావుడు అంబేద్కర్ అని ఆయన బహుజనుల కోసం దళితుల కోసం మహిళల కోసం ఎనలేని జ్ఞాన పోరాటాలు నిర్వహించారని ఓటు అనే ఆయుధాన్ని అన్ని వర్గాల ప్రజలకు సమాన హక్కు గా అందించారని అన్నారు ఆయన వర్ధంతి రోజున అందరూ ప్రతిజ్ఞ భూని రాజ్యాంగ రక్షణ కోసం కృషి చేయాలని నేడు అన్ని వర్గాల ప్రజలు స్వేచ్ఛగా జీవిస్తున్నారు అంటే ఆ మహనీయుని త్యాగఫలమేనని తెలిపారు దేశ పీడిత ప్రజల కోసం అంబేద్కర్ తన కుటుంబాన్నే త్యాగం చేశారని బాబాసాహెబ్ ఆశయ సాధన కోసం అందరూ పనిచేయాలని కోరారు ఈ కార్యక్రమంలో కొత్తగూడెం సొసైటీ చైర్మన్ మండే




వీర హనుమంతరావు శానిటైజర్ అధికారి అశోక్ చౌహన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జేబీ శౌరి ప్రముఖ న్యాయవాది మారపాక రమేష్ జె బి పి స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యోర్రా కామేష్ మాదిగ వనభోజనాల రూపకర్త చదలవాడ సూరి మాదిగ జేఏసీ నాయకులు మోదుగు జోగారావు ఆటో యూనియన్ జిల్లా కార్యదర్శి కనకం సూరిబాబు మాజీ కోఆప్షన్ నెంబర్ సయ్యద్ మీరాభి సిపిఐ మండల నాయకులు బొడ్డు కేశవరావు జలగం యువసేన నాయకులు సయ్యద్ యాకూబ్ అలీ వార్డ్ ఆఫీసర్ రవి మాదిగ ఐక్యవేదిక మండల కార్యదర్శి గుండేటి వెంకట రాములు గౌరవ సలహాదారులు కత్తి వెంకన్న మురిపిటి రాములు సహాయ కార్యదర్శులు కేసు పాక వెంకటేశ్వర్లు గుండేటి ఆదినారాయణ తడికమల్ల దిలీప్ ప్రత్యేక ఆహ్వానితులు మంద రాజు మురిపిటి నాగేష్ ఎర్రం వరయ్య కాకటి బాబు మాదిగ యువజన నాయకులు మొగిలి పాక మురళీకృష్ణ కుంపటి నాగరాజు గంగపురి వెంకటేశ్వర్లు వేల్పుల రాజు మంద చంటి దంసలపూడి గాంధీ గుండేటి దుర్గా కాకటి నరసింహారావు గద్దం రాజేందర్ తోకల వెంకటేశ్వర్లు దంసలపూడి నాగరాజు ఈట వెంకట సాయి కత్తి కృష్ణ దంసలపూడి పవన్ ఇనుపనూరి రమేష్ తేలూరి ఉదయ్ గుర్రం పవన్ కవులూరి దుర్గారావు కేసు పాక శ్రీను కాకటి సుందరం కేసు పాక పుల్లయ్య దంసలపూడి గాంధీ గుర్రం వీరస్వామి మార్క్ రాజు కత్తి మనోజ్ కుక్క ముడి సాత్విక్ షాష చర్ల అమృతరావ్ తిరుపతయ్య ఈట వెంకటమ్మ దంసలపూడి అమృత తోకల భవాని గుర్రం ఆరోగ్యం షేక్ షకీల కుక్క ముడి అంజమ్మ దంసలపూడి ఉమా కుక్కముడి దుర్గ గద్దల అలివేలు కాకటి సరోజిని కత్తి పుల్లమ్మ వేల్పుల రేణుక కేసు పాక రాజ్యలక్ష్మి కత్తి సంతోషం కేసు పాక సీతారాములు గుర్రం రాధ కేసు పాక లక్ష్మి మంద మెర్సి తదితరులు పాల్గొన్నారు

# ఫోక్సు చట్టంపై అమనగల్, శనిగపురం పాఠశాలల్లో అవగాహన సదస్సు

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ డిసెంబర్ 6**

మహబూబాబాద్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ మహబూబాబాద్ ఆధ్వర్యంలో మహబూబాబాద్ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆమనగల్ మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల శనిగపురంలలో న్యాయ చైతన్య సదస్సులు నిర్వహించబడినాయి. ఈ కార్యక్రమాల్లో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ దాసరి నాగేశ్వరరావు, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ రాజు కృష్ణ పాల్గొని విద్యార్థులు మరియు ఉపాధ్యాయులకు బాలల హక్కులు ముఖ్యంగా ఆడపిల్లల రక్షణ చట్టాలపై అవగాహన కల్పించారు.వక్తలు తమ ప్రసంగంలో పోక్సో చట్టం, బాల కార్మిక నిషేధ చట్టం, బాల్యవివాహాల నిరోధక చట్టం, జువెనైల్ జస్టిస్ చట్టం (జువెనైల్ జస్టిస్ యాక్ట్), విద్యా హక్కు చట్టం (ఆర్ టి ఈ) వంటి ప్రజల భద్రత, పిల్లల హక్కులు మరియు సమాజ సంక్షేమానికి సంబంధించిన కీలక చట్టాలను వివరించారు. న్యాయ విజ్ఞానం పెంపుతో సమాజంలో చట్టపరమైన చైతన్యం మరింత బలపడుతుందని పేర్కొన్నారు. బాల బాలికలు ఎవరికైనా ఏదైనా ఇబ్బందులు ఎదురైనట్లయితే జిల్లా న్యాయ సేవాధికార సంస్థ జిల్లా కోర్టు భవనములు మహబూబాబాద్ ను సంప్రదించవచ్చని తెలిపారు. ఈ న్యాయ విజ్ఞాన సదస్సులు రెండు వేర్వేరు పాఠశాలల్లో నిర్వహించబడగా, అమనగల్ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మారెడ్డి, శనిగపురం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకన్న, ఉపాధ్యాయులు స్వర్ణ, మల్లికార్జునులు పాల్గొని విద్యార్థులలో న్యాయ విజ్ఞానంపై అవగాహన అత్యంత అవసరమని అభిప్రాయపడ్డారు. పాఠశాలల్లో ఇలాంటి కార్యక్రమాలు జరుగడం విద్యార్థులకు చట్టపరమైన అవగాహన పెంపుకు దోహదం చేస్తుందని వారు తెలిపారు.ఈ కార్యక్రమాలను జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సమన్వయంతో విజయవంతంగా నిర్వహించారు.



# స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఐ (ఎం-ఎల్) న్యూ డెమోక్రసీ అభ్యర్థులను గెలిపించండి.

- సిపిఐ (ఎంల్) న్యూ డెమోక్రసీ. తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి: కామ్రేడ్ అశోక్.

మహాబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ డిసెంబర్ 6

మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం కోయగూడెం గ్రామ పంచాయతీ పరిధి సుంచు బందం తండ, భీమ్లా తండ లో జరిగిన ఎన్నికల ర్యాలీలో కామ్రేడ్ అశోక్ అన్న మాట్లాడుతూ... మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలంలో 7 గ్రామ పంచాయతీలకు మా పార్టీ అభ్యర్థులను నిలబెట్టింది. గ్రామ పంచాయతీ ల అభ్యర్థులు కొత్తగూడెం అరెం కోటమ్మ, కోయగూడెం, పూసం నాగేంద్రబాబు, కాచినపల్లి ఇరుప మీనా, కంబాలపల్లి, సువర్ణపాక సునీత, అల్లిగూడెం, భూక్య వీరన్న, నారాయణపురం, బత్తుల రమణ, ఉప్పలపాడు, భూక్య హనుమ, మా పార్టీ గత 57సంవత్సరాల నుండి రాష్ట్రంలో, దేశంలో, ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతాల్లో అనేక ప్రజా ఉద్యమాలు చేసింది. భూమి, భుక్తి, విముక్తి, కోసం, నిరుద్యోగ నిర్మూలన కోసం, అనేకమంది అమరవీరులు ప్రాణత్యాగం చేశారు. గోదావరి



లోయ పరివాహక ప్రాంతంలో ఆదివాసీలకు, గిరిజనులకు, నిరుపేదలకు, అటవీ ప్రాంతంలో లక్షలాది ఎకరాల పోడు భూములను నరికించి రైతాంగానికి పంచింది. మా పార్టీ నాయకత్వంలో పోరాటాల ద్వారా మౌలిక వసతులైన (నీటి వనరులు) చెరువులు, కుంటలు, బావులు ఏర్పాటు చేయడమే కాకుండా, రోడ్లు, ఇంటి నిర్మాణాలు, కరెంటు సౌలభ్యం కూడా పార్టీ నాయకత్వాన, పోరాడి సాధించుకోవడం జరిగింది. పోడు భూములకు పట్టా హక్కులకై పార్టీ నాయకత్వంలో పెద్ద ఎత్తున రైతాంగాన్ని సమీకరించి, పోరాటం చేసి విజయం సాధించింది. ఈ విజయాల సాధన కొరకు ఎందరో అమరవీరులు తమ ప్రాణాలను ధారపోశార ని కామ్రేడ్ అశోకన్న అన్నారు. కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి ప్రతిఘటన ఉద్యమ సైదాంతిక వెలుగులో నూతన ప్రజాస్వామిక విప్లవమే మార్గమని గోదావరి లోయ విప్లవోద్యమంలో లక్షలాది ప్రజలు కదిలి వచ్చారు. రాజ్యం (పోలీసు) చేతిలో, భూస్వాముల గుండాల చేతిలో, అనారోగ్యాలతో, సహజ మరణాలతో ముఖ్యంగా ఎక్కువగా బూటకపు ఎన్కౌంటర్లలో వేల మంది విప్లవకారులు హతమైనారు.

వారి రక్త తర్పణంతో నే మనకు ఈ విజయాలు అనగా పోడు భూములు వాటికి మౌలిక వసతులు. పాఠశాలలు రోడ్లు, కరెంటు వగైరా పార్టీ త్యాగాలు ప్రజలకు బాగా తెలుసని కామ్రేడ్ అశోకన్న అన్నారు. ఓట్లు అడిగే హక్కు మా పార్టీ న్యూ డెమోక్రసీ కే ఉన్నదని అశోక న్న అన్నారు. ఈ ఏడు గ్రామపంచాయతీలతో పాటు భద్రాద్రి కొత్త గూడెం జిల్లాలో వరంగల్ జిల్లాలో నల్గొండ జిల్లాలోను గ్రామపంచాయతీ అభ్యర్థులను బరిలో నిలబెట్టాం స్థానిక గ్రామ పంచాయతీ ఎన్నికలలో మా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ అభ్యర్థులను గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాం.

# ప్రతి రూపాయి, ఖర్చు వివరాలను లెక్క చెప్పాల్సిందే: ఎన్నికల వ్యయ అధికారి వీరేష్ బాబు.

పినపాక, డిసెంబర్ 6, జన సముద్రం న్యూస్.

స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేస్తున్న ప్రతి అభ్యర్థి చేస్తున్న ప్రతి ఖర్చు వివరాలను కచ్చితంగా తెలియజేయాలని పినపాక మండల ఎన్నికల వ్యయ అధికారి వీరేష్ బాబు తెలిపారు. శనివారం ఆయన పినపాక మండల కేంద్రంలో మాట్లాడారు. ప్రజాప్రాతినిధ్య చట్టం-1951లోని సెక్షన్ 77(1) ప్రకారం, అభ్యర్థుల తమ ప్రచార ఖర్చుకు సంబంధించిన లెక్కలను పక్కాగా నిర్వహించాలన్నారు. నామినేషన్ వేసిన తేదీ నుంచి ఎన్నికల ఫలితాలు వచ్చేవరకు వీటిని కొనసాగించాల్సి ఉంటుందన్నారు సభలు, ర్యాలీలు,



ప్రకటనలు, పోస్టర్లు, బ్యానర్లు, వాహనాలకు సంబంధించిన వ్యయాన్ని నమోదు చేయాలన్నారు అభ్యర్థులంతా తమ వ్యయ ప్రకటనలను ఎన్నికలు ముగిశాక ఎన్నికల అధికారులకు సమర్పించాలన్నారు .అభ్యర్థులు తమ ఎన్నికల వ్యయాన్ని ప్రత్యేక బ్యాంకు ఖాతా ద్వారా నిర్వహించాలన్నారు. ప్రచార సామగ్రిని సరఫరాదారులు, ముద్రణదారుల ఫొటోలతో ఒక డిక్లరేషన్ ఫారంను సమర్పించాలన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన నగదు మించిన అనుమానాస్పద లావాదేవీల గురించి బ్యాంకులు సంబంధిత జిల్లా కలెక్టర్లకు తెలియజేయాలన్నారు. సమర్పించిన ఖర్చు వివరాల్లో తేడాలున్నా లేక నిర్దేశించిన పరిమితిని దాటినా, ప్రజాప్రాతినిధ్య చట్టంలోని సెక్షన్ 10(ఎ) కింద సంబంధిత అభ్యర్థిపై అనర్హతవేటు పడుతుందన్నారు.

# వడపర్తి కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ తోటకురి మానస ఏకగ్రీవం.

- ఎమ్మెల్యే కుంభం చేతుల మీదుగా
- కాంగ్రెస్ కండువా కప్పుకున్నతోటకూర మానస సురేష్ ...

జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:

కాంగ్రెస్ పార్టీ భువనగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి బలపరిచిన భువనగిరి మండలం వడపర్తి గ్రామ సర్పంచ్ అభ్యర్థిని తోటకూరి మానస ఏకగ్రీవం కావడం జరిగింది కాంగ్రెస్ పార్టీ అధిష్టానం తెలిపింది.ఏకగ్రీవం గా ఎన్నికైనందుకుసర్పంచ్ మానస సురేష్ గారికి ఎమ్మెల్యే కుంభ అనిల్ కుమార్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ప్రజల కోసం ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం



తోటే అభివృద్ధి సాధ్యమని కాంగ్రెస్ పార్టీ కి ఇందిరమ్మ రాజ్యం వచ్చిందని అన్నారు. గత ప్రభుత్వంలో పదేళ్ల పాలల్లో ప్రజలకు అభివృద్ధి జరిగింది ఏమీ లేదని మా కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ప్రజలకు కావలసిన అనేక పథకాల 6 గ్యారంటీలు సంక్షేమ పథకాలు ప్రజలకు అందిస్తున్నామని రేషన్ కార్డులు మహిళలకుఉచిత బస్సు సౌకర్యం ఉచిత సన్న బియ్యం ,200 యూనిట్ కరెంటు, 500 లకే గ్యాస్ సిలిండర్, రైతు భరోసా , ఇందిరమ్మ ఇల్లు అనేక సంక్షేమ



పథకాలతో ప్రజల్లోకి తీసుకెళ్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు ఎలిమినేట్ కృష్ణారెడ్డి, టిపిసిసి డెలిగేట్ మెంబర్ తంగళ్ళపల్లి రవికుమార్ జిల్లా గ్రంధాలయ చైర్మన్ అవేజ్ చిస్తి, మజాహర్, సోమయ్య, శ్రీకాంత్ యాదగిరి, ధనకోటి జగత్ శ్రీకాంత్, శానూర్ బాబా, రాజు, బాలస్వామి, మనోజ్, అంజి, ఇస్తారీ, అబ్బు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జమ్మికుంట (టౌన్) లో గుంతల మయంగా రోడ్లు

- ఈ రోడ్లకు మరమ్మతులు జరిపే నాయకులు కరువయ్యారు

జనసముద్రం జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి: 06 డిసెంబర్

జమ్మికుంట మున్సిపల్ పట్టణంలో గల ఆర్ఓబి (రైల్వే ఓవర్ బ్రిడ్జి) దగ్గరలో రహదారి పూర్తిగా గుంతల మయం కావడంతో ప్రమాదాలు జరిగే అవకాశాలు మెండుగా ఉన్నాయని పట్టణవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జమ్మికుంట నుండి వావిలాల వెళ్లే మార్గం వైపు రహదారులు పూర్తిగా అస్తవ్యస్తంగా ఉండడం మూలంగా వాహనదారులు తీవ్ర ఇక్కట్లకు గురవుతున్నారు. ఈ రోడ్లను బాగుపరిచే ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు కరువయ్యారు. నాయకులు మారిన రహదారుల నాణ్యత, మరమ్మత్తులు ఏమాత్రం



మారడం లేదు. రానున్న మున్సిపల్ ఎన్నికలలో"ఓటు" తోనే నాయకులను మార్చేందుకు సిద్ధంగా ఉన్నామని జమ్మికుంట మున్సిపల్ పట్టణ వాసులు,ఓటర్లు, మేధావి



వర్గాలు, ప్రశ్నించే గొంతుకలు,యువత, సామాజిక కార్యకర్తలు,తమ తమ అభిప్రాయాలను వెల్లడిస్తున్నారు.

# సిపిఎం, టిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులను గెలిపించండి

- నిమ్మల వెంకన్న

పినపాక,డిసెంబర్ 6,జనసముద్రం న్యూస్.

బోటిగూడెం గ్రామపంచాయతీలో సిపిఎం, టిఆర్ఎస్, తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి నూపా బాపనమ్మను అత్యధిక మెజార్టీతో



గెలిపించాలని బి ఆర్ ఎస్, సిపిఎం నాయకులు విస్తృత ప్రచార నిర్వహిస్తున్నారు. శనివారం పినపాక మండలం బోటుగూడెం గ్రామంలో ప్రచారం నిర్వహించారు. ఉంగరం గుర్తుపై ఓటు వేసి బాపనమ్మను గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు నిమ్మల వెంకన్న, సిపిఎం మండల కార్యదర్శి దుబ్బ గోవర్ధన్, తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా నాయకులు రమేష్, బిఆర్ఎస్ నాయకులు కొండేరు రాము, తదితరులు పాల్గొన్నారు.

# రాయికల్ పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ చేసిన అదనపు ఎస్పీ శేషాద్రిని రెడ్డి ఐపీఎస్

జగిత్యాల డిసెంబర్ 06 జన సముద్రం జిల్లా ప్రతినిధి

గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో పోలీస్ అధికారులు సిబ్బంది విధి నిర్వహణలో ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలి.అదనపు ఎస్పీ శేషాద్రిని రెడ్డి ఐపీఎస్ ఈరోజు రాయికల్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా సందర్శించి తనిఖీ నిర్వహించారు.ఈ సందర్భంగా స్టేషన్ పరిసరాలు,నమోదు చేసిన రికార్డులు, పెండింగ్ కేసుల పురోగతి పరిశీలించారు.






ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని అన్నారు.పోలీస్ స్టేషన్ కు వచ్చే ప్రతి ఫిర్యాదిదారుడి తో, ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని అన్నారు.మహిళలు,బాలికల భద్రతకు సంబంధించిన కేసుల్లో ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని అన్నారు.గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో మండల పరిధిలోని గ్రామాలను తరచూ సందర్శిస్తూ ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహించడానికి కృషి చేయాలని సూచించారు.అనంతరం అల్లిపూర్ గ్రామంలో పోలింగ్ కేంద్రాన్ని సందర్శించారు.అదనపు ఎస్పీ వెంట డిఎస్పీ రఘు చందర్, రూరల్ సీ.ఐ సుధాకర్ , ఎస్.ఐ సుధీర్ రావు ఉన్నారు.

# డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతి ఘనంగా నిర్వహించిన కాంగ్రెస్ కార్యకర్తలు

మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ డిసెంబర్

రాజ్యాంగ నిర్మాత, భారతదేశ రూపురేఖలను క్రమబద్ధకరంగా నిర్మించిన మహనీయుడు, పేద ప్రజల కోసం పోరాడిన వీరుడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతి వారికి ఇవే మా ఘన నివాళులు అంబేద్కర్ మిషన్ కమిటీ ఆధ్వర్యంలో మౌలాలిలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి వర్ధంతి సందర్భంగా పూలమాలలు వేసి మౌలాలి కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షుడు పోతుల వినోద్ యాదవ్ సీనియర్ నాయకుడు అమిత్ భాయ్ ఎస్ కృష్ణ గడ్డం సత్తి మంద భాస్కర్ నర్సింగ్ రావు దైవసాయం మొహమ్మద్ ముక్తార్ ప్రేమ్ జగదీష్ షకీల్ అన్వర్ నాయక్ ఆరిఫ్ మహిళా నాయకురాలు మమ్ముద మేడం జాన్వి యూత్ కాంగ్రెస్ అజయ్ శివ నరసింహ నాని హరీష్ భరత్ పూలమాల వేసి ఘన నివాళులు సమర్పించారు



# సారాయి నిర్మూలనకై అవగాహన కార్యక్రమం:

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ డిసెంబర్ 6

మహబూబాబాద్ మున్సిపాలిటీ లోని భవాని నగర్ తండాలో ఎక్సైజ్ మరియు పోలీస్ శాఖల ఆధ్వర్యంలో సారాయి నిర్మూలనకై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహబూబాద్ టౌన్ పోలీస్ సిఐ జి.మహేందర్ రెడ్డి, మహబూబాబాద్ ఎక్సైజ్ సీఐ జి.చిరంజీవి, ఎక్సైజ్ టాస్కోర్స్ సిఐ సి.హెచ్. నీరజ, మరియు ఎస్ఐలు అశోక్, మౌనిక మరియు టౌన్ ఎస్సై షాకీర్ మరియు సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సారాయి వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కలిగించి, తండావాసులతో ప్రమాణం చేయించడం జరిగింది, ఇకమీదట ఎవరైనా సారాయి తయారు చేసిన అమ్మిన కఠిన చర్యలు తీసుకోబడతాయని తెలపడం జరిగింది.



# బెల్ట్ షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు, భీమారం ఎస్సై కె. శ్వేత,

జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి డిసెంబర్ 6:

ప్రభుత్వ నియమ నిబంధనలకు వ్యతిరేకంగా బెల్ట్ షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని భీమారం ఎస్సై కె. శ్వేత అన్నారు, శనివారం రోజున భీమారం మండలంలోని కొత్తపల్లి గ్రామపంచాయతీ పరిధిలో దుర్గం దిలీప్ కు చెందిన కిరాణం దుకాణంలో మద్యం విక్రయిస్తున్నాడని సమాచారం రావడంతో సిబ్బందితో కలిసి దాడి చేసి మద్యాన్ని స్వాధీనం చేసుకొని నిందితుడు దిలీప్ పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు, వారి వెంట పోలీస్ సిబ్బంది మహేందర్, శ్రీకాంత్ ఉన్నారు



జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
ఆదివారం,డిసెంబర్,07.2025

## ఒంటిమిట్ట - సిద్ధవటం మండలాల భవిష్యత్తుపై నిర్ణయం: రాజంపేటను జిల్లా కేంద్రంగా ప్రకటించాలి

### ఒంటిమిట్ట కడపలోనే కొనసాగాలి-జడ్పీ సమావేశంలో జడ్పీటిసి ముద్దుకృష్ణారెడ్డి



**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, డిసెంబర్ 6:**

జిల్లా జడ్పి సర్వసభ్య సమావేశం శనివారం కడపలో ఘనంగా జరిగింది. సమావేశంలో ఒంటిమిట్ట, సిద్ధవటం మండలాల భవిష్యత్తుపై చర్చ జరిగింది. ఈ సమావేశంలో ఒంటిమిట్ట జడ్పీటిసి ఏ. ముద్దుకృష్ణారెడ్డి గౌరవప్రసంగం చేసి, , కడప జిల్లాలోనే ఒంటిమిట్ట కొనసాగించాలి, లేకుంటేరాజంపేటను జిల్లా కేంద్రంగా అధికారికంగా ప్రకటించాలి అని స్పష్టంగా తీర్మానంగా ప్రకటించారు. ముద్దుకృష్ణారెడ్డి మాట్లాడుతూ, "ఒంటిమిట్ట, సిద్ధవటం ప్రజల అభిప్రాయాలు, భౌగోళిక సౌకర్యాలు, చారిత్రక సంబంధాలు రాజంపేటకే అనుకూలంగా ఉన్నాయి. రాయచోటి కేంద్రంగా నిర్ణయం తీసుకోవడం ప్రజా హితానికి వ్యతిరేకం. రాజంపేట కేంద్రంగా కొనసాగించడం వల్ల మాత్రమే సమగ్ర పరిపాలన, ప్రజా సౌకర్యాలు, అభివృద్ధి పనులు సముచితంగా కొనసాగుతాయి" అని చెప్పారు.

సభలోని ఇతర జడ్పీటిసిలు, ప్రజా ప్రతినిధులు ముద్దుకృష్ణారెడ్డి వాదనకు మద్దతు తెలిపారు. తీర్మానంపై సభలో హర్షోద్వేగం నెలకొంది. సమావేశం అనంతరం ప్రాంగణంలో కొందరు కార్యకర్తలు నినాదాలు చేశారు. అందులో "జై తెలుగుదేశం జై జై తెలుగుదేశం", అలాగే "జై జగన్‌మోహన్ రాజు" అనే నినాదాలు వినిపించాయి.

## ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో నున్నలో ఘనంగా అంబేద్కర్ 69వ వర్ధంతి





**డిసెంబర్ 6 : జనసముద్రం ప్రతినిధి సురేష్**

కృష్ణాజిల్లా, గన్నవరం నియోజకవర్గం లో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 69వ వర్ధంతి వేడుకలను నున్న గ్రామంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎంఆర్‌పిఎస్) ఆధ్వర్యంలో శుక్రవారం అత్యంత ఘనంగా నిర్వహించారు.

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి ఎంఆర్‌పిఎస్ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివచ్చి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.

ఈ సందర్భంగా వారు అంబేద్కర్ ఆశయాలను, ఆయన పోరాట స్ఫూర్తిని గుర్తు చేసుకున్నారు.

ఈ సందర్భంగా ఎంఆర్‌పిఎస్ జిల్లా, నియోజకవర్గ నాయకులు మాట్లాడుతూ, అణగారిన వర్గాల హక్కుల కోసం డాక్టర్ అంబేద్కర్ చేసిన కృషిని కొనియాడారు. రాజ్యాంగ రూపకల్పనలో ఆయన పాత్రను, ముఖ్యంగా సామాజిక సమానత్వం, విద్య యొక్క ప్రాముఖ్యతపై ఆయన చూపిన దృష్టిని వివరించారు.

ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ నాయకులుతో పాటు, వివిధ దళిత సంఘాల ప్రతినిధులు, స్థానిక ప్రజాప్రతినిధులుపెద్దసంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా నాయకులు అంబేద్కర్ ఆశయ సాధనకై తమ వంతు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమం చివరలో పేదలకు అన్నదానం నిర్వహించారు.

## శ్రీ వాసవి సేవా అన్నప్రసాద కమిటీ పర్యవేక్షణలో ప్రతి శనివారం దాతల సహాయంతో మహా అన్న ప్రసాద కార్యక్రమం



**జనసముద్రంన్యూస్, కారంపూడి, డిసెంబర్ 6**

పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం కారంపూడి పట్టణంలో గాంధీ బొమ్మ సెంటర్లో గల శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం వద్ద శ్రీ వాసవి సేవా అన్న ప్రసాద కమిటీ పర్యవేక్షణలో ఈ వారం దాతలుగా ఇల్లూరి పుల్లయ్య ధర్మపత్ని ఆదిలక్ష్మి, దోర్నాల బ్రహ్మ రెడ్డి ధర్మపత్ని నరసమ్మ, కోట ప్రసాద్ రావు ధర్మపత్ని విజయలక్ష్మి, కొండవీటి సత్యం అండ్ బ్రదర్స్, సులేమాన్ ఖాన్ (సర్వేయర్) ఈ దాతల సహాయంతో 300 మందికి అన్న ప్రసాద భోజనాలు సహకారం అందించారు. ఈ నారాయణ సేవా కార్యక్రమంలో అన్న ప్రసాద కమిటీ ఫౌండర్ భవిరిశెట్టి రామారావు, అన్న ప్రసాద మహిళ కమిటీ సభ్యులు చిన్ని లక్ష్మి, మాడిశెట్టి పుష్పలత, సముద్రాల పద్మ, చిన్ని అనంతలక్ష్మి, సూరే ధనలక్ష్మి, మద్దు హైమావతి, బచ్చు నాగమణి, పల్లా భాను తేజ తదితరులు పాల్గొన్నారు.

## భక్తులతో కిటకిటలాడిన శ్రీవారి క్షేత్రం.

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా డిసెంబర్ 6 ద్వారకాతిరుమల.**



ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో గోవిందనామాలతో శ్రీవారి క్షేత్ర ఆలయ ప్రాంగణం శనివారం మార్మోగింది. ఆలయానికి తెల్లవారుజాము నుంచే భక్తులు రాకతో భక్తుల రద్దీ పెరిగింది. వేలాదిమంది భక్తులు ఆలయానికి తరలివచ్చారు.దాంతో క్షేత్ర పరిసరాలు భక్తులతో సందడిగా మారింది. ఆలయ తూర్పు రాజగోపురం ప్రాంతం ,అవినేటి మండపం, వైకుంఠ క్యూ కాంప్లెక్స్, దర్శనం క్యూ లైన్లు, ప్రసాదం టికెట్లు కౌంటర్లు, కళ్యాణకట్ట, ఉచిత ప్రసాద వితరణ క్యూలైన్లు,నిత్య అన్నదానం భక్తులతో పోటెత్తాయి. వృద్ధులు, దివ్యాంగులను ప్రత్యేక క్యూలో దర్శనానికి అనుమతించారు.శ్రీవారి నిత్య కళ్యాణం లో 85 జంటలు పాల్గొన్నారు. భక్తులు గోవిందా నామస్మరణలతో ఆలయ పరిసరాలు శోభను సంతరించుకున్నాయి. ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎన్ వి సత్యనారాయణ మూర్తి అన్ని విభాగాల్లో పర్యవేక్షిస్తూ భక్తులకు ఏ విధమైన అసౌకర్యాలు కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఇంజనీరింగ్ అధికారులు భక్తులకి ఎటువంటి ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేశారు.

## పింఛన్ సొమ్ము రూ.2.88 లక్షలు రికవరీ -ఎస్ఐఆర్‌పి ఖాతాకు చలానా ద్వారా జమ.

**కొయ్యూరు,జనసముద్రం న్యూస్.డిసెంబర్,తేది6**



అల్లూరి జిల్లా,కొయ్యూరు మండలం ఎం.మాకవరం సచివాలయంలో వెటర్నరీ అసిస్టెంటుగా విధులు నిర్వహిస్తున్న కంకిపాటి చైతన్య వరప్రసాద్ పింఛనుదారులకు పంపిణీ చేయాల్సిన రూ. 2,88,000 పింఛన్ సొమ్ముతో డిసెంబర్ 1వ తేదీన గైర్హాజరైన విషయం తెలిసిందే.ఈ ఘటనపై స్పందించిన కొయ్యూరు ఎంపీడీవో జి.డి.వి.ప్రసాదరావు ఫిర్యాదు మేరకు కొయ్యూరు ఎస్సై కిషోర్ వర్మ దర్యాప్తు చేపట్టారు.కుటుంబ సభ్యుల సహకారంతో కంకిపాటి చైతన్య వరప్రసాద్ నుండి మొత్తం రూ. 2,88,000 రికవరీ చేసి ఎంపీడీవోకి అందజేశారు.రికవరీ చేసిన సొమ్మును ఎస్ఐఆర్‌పి ఖాతాలో చలానా ద్వారా జమ చేసినట్లు ఎంపీడీవో ప్రసాదరావు తెలిపారు.ఈ ఘటనపై సంబంధిత శాఖ అధికారులు మరియు జిల్లా కలెక్టర్ తదుపరి శాసనపరమైన చర్యలు తీసుకోనున్నట్లు పేర్కొన్నారు.

## భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కి నివాళులర్పించిన జనసేన పార్టీ నాయకులు



**జనసముద్రంన్యూస్, కారంపూడి, డిసెంబర్ 6**


అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం కారంపూడి పట్టణంలోని ఇందిరాగాంధీ బొమ్మ సెంటర్లో ఉన్న అంబేద్కర్ చిత్రపటానికి మాచర్ల జనసేన పార్టీ సమన్వయకర్త బూస రామాంజనేయులు పూలమాలలు వేసి నివాళు లర్పించారు.

**ఈ సందర్భంగా రామాంజనేయులు మాట్లాడుతూ...**

బాబాసాహెబ్ అంబేద్కర్ సామాజిక సంఘ సంస్కర్త, అణగారిన వర్గాలకు ఆశాకిరణంగా, తెలివితేటలను ఆయుధంగా, న్యాయాన్ని కవచంగా ఎంచుకున్న యోధుడిగా నిలిచారని. వివక్షకు వ్యతిరేకంగా ఆయన అవిశ్రాంత పోరాటం చేశారని, ఆయనను భారత రాజ్యాంగ పితామహుడు అని పిలుస్తారని, ఆయనరాజ్యాంగంలోన్యాయం, స్వేచ్ఛ, సోదరభావం యొక్కవిలువలను పొందుపరిచారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కారంపూడి పట్టణ అధ్యక్షుడు తెలగనేడిలక్ష్మయ్య,ఉపాధ్యక్షులుకామినేనిఏడుకొండలు,సంక సోమయ్య, అరబోలు ఏడుకొండలు, చలువాది సాయి, కాసు సీతారామయ్య, పల్ల చందు, రాజు , తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69 వ వర్ధంతి

**జనసముద్రంన్యూస్, మాచర్ల, డిసెంబర్ 6**





ప్రపంచ మేధావి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్వతంత్ర భారతదేశంలో సామాజిక న్యాయం, సమానత్వం కోసం పాటుపడిన గొప్ప వ్యక్తి అని ఆయన అణగారిన కులాల హక్కుల కోసం పోరాటం చేశాడని, అంటరానితనం కుల నిర్మూలన కోసం కృషిచేసిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని, ఆయన అందించిన సేవలను, పోరాటాలను యువత స్ఫూర్తిగా తీసుకొని సమసమాజ స్థాపనకు కృషి చేయాలని దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు మరియు పల్నాడు జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మోనిటరింగ్ కమిటీ మెంబర్ కుక్కమూడి ప్రసాద్ అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా శనివారం ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పల్నాడు జిల్లా, మాచర్ల పట్టణం లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పార్క్ నందు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా దళిత బహుజన భీమ్సేన రాష్ట్ర అధ్యక్షులు పేరుపోగు జార్జి మాట్లాడుతూ.. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని, ఆయన అందరి కోసం రాజ్యాంగాన్ని రచించాడని తెలియజేస్తూ ఆయన సేవలను కొనియాడారు.

దళిత సీనియర్ నాయకుడు కర్రా చిన రంగయ్య మాట్లాడుతూ..

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అణగారిన కులాల కోసం రిజర్వేషన్లురాజ్యాంగంలోపొందుపరచడంజరిగిందని, ఆయన పేద కుటుంబంలో జన్మించి ప్రపంచ మేధావిగా ఎదిగారన్నారు.

శ్రీ వీరబ్రహ్మేంద్ర జాతీయ ప్రజా హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపకులు గురజాల అప్పారావు మాట్లాడుతూ.. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని నివాళులర్పించటం గర్వంగా ఉందని అంబేద్కర్ ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. రజక వృత్తిదారుల సంఘం మాచర్ల నియోజకవర్గం కార్యదర్శి బొద్దుపల్లి ఈశ్వరయ్య మాట్లాడుతూ..

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందించిన రిజర్వేషన్ ఫలాలు అందరికీ అందేలా చూడాలన్నారు.

ఈ కార్యక్రమంలో జమ్మలమడక తెలుగుదేశం పార్టీ మాజీ ఎంపీటీసీ పరిమళ రాజారావు, ఎంసిపిఐయు నాయకులు గాలయ్య, కిన్నెర, అచ్చయ్య,దళిత మహిళాంనాయకురాలుకడియం శారమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఉంగుటూరులో అంబేద్కర్ 69వ వర్ధంతి ఘన నివాళులర్పించిన సరిహద్దు ఆంతోని మాల మహానాడు గన్నవరం నియోజకవర్గ, అధ్యక్షులు సరిహద్దు ఆంతోని

**ఉంగుటూరు, డిసెంబర్ 6 ( జనసముద్రం ప్రతినిధి సురేష్)**




కృష్ణా జిల్లా, గన్నవరం నియోజకవర్గం, ఉంగుటూరు గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న తాడిత పీడిత వర్గాల ప్రదాత ఈ దేశంలో అన్ని వర్గాలు ఇంత స్వేచ్ఛగా ప్రశాంతమైన వాతావరణం లో జీవించడానికి హక్కుల ప్రదాత, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా ఉంగుటూరు, అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో ఉంగుటూరులోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన గన్నవరం నియోజకవర్గ అధ్యక్షులు సరిహద్దు ఆంతోని ఈ సందర్భంగా ఆంతోని మాట్లాడుతూ భారత రాజ్యాంగ సృష్టికర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ త్యాగం ఈ సృష్టి ఉన్నన్ని రోజులు సజీవంగా ఉంటుందని సమాజం కోసం తన కుటుంబాన్ని తన బిడ్డలను సమాజ మార్పు కోసం త్యాగం చేసిన మహా శీలి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని దేశంలో మహిళలకు హక్కులు కల్పించిన హక్కుల ప్రధాత తాడిత పీడిత వర్గాలకు దిక్సూచి వారు సూర్యచంద్రులు ఉన్నంతకాలం అంబేద్కర్ పేరు చరిత్రలో నిలిచిపోతుందని అంతోని అన్నారు.

ఈకార్యక్రమంలో పాల్గొన్నారు

ధరణికోటసూర్యప్రకాష్, అమర్తల తేజ,జీవన్,పండు, గుండె కరుణాకర్, సందీప్, ధర్మతేజ, గుండె రాజ్ కుమార్,గోగులమూడి సుభాష్, బాలు తదితరులు పాల్గొన్నారు.

## గన్నవరం ప్రభుత్వ వైద్యశాలకు మహర్దశ యార్లగడ్డ కృషితో కోల్ ఇండియా రూ.2.36 కోట్లు నిధులు మంజూరు







**గన్నవరం : జనసముద్రం ప్రతినిధి సురేష్**

పేద ప్రజలకు ఉపయోగపడే గన్నవరం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ అభివృద్ధికి వివిధ సంస్థల నుంచి నిధులు సమీకరించడంలో ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ కృషి ఫలించింది. గన్నవరం ప్రాంత పేద, మధ్యతరగతి ప్రజలకు ఉచితం గా నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు గాను ఈ వైద్యశాలకు నిధులు తెచ్చి పూర్తిస్తాయిలో అభివృద్ధి చేయాలని ఎమ్మెల్యే వెంకట్రావ్ భావించారు. ఎమ్మెల్యే పదవి చేపట్టినప్పటిన వెంటనే ఈ వైద్యశాల అభివృద్ధికి నిధుల కోసం వైద్య ఆరోగ్యశాఖను సంప్రదించగా నిధుల కొరత ఉందని ప్రతిపాదనలు పంపిస్తే ప్రాధాన్యతా క్రమంలో నిధులు మంజూరు చేస్తామని తెలిపారు. ఈ ప్రక్రియ వల్ల జాప్యం జరుగుతుందని భావించిన యార్లగడ్డ వివిధ కార్పొరేట్ సంస్థలతో సంప్రదింపులు జరిపి సిఎస్ఆర్ నిధులు తెచ్చేందుకు ప్రయత్నాలు చేశారు. ఆయన చేసిన ప్రయత్నాలు ఎట్టకేలకు కొలిక్కి వచ్చాయి.

ఈ మేరకు కోల్ ఇండియా సంస్థ చైర్మన్ పోలవరపు ప్రసాద్ ను కలిసి సిఎస్ఆర్ ఫండ్స్ నుంచి వైద్యశాల అభివృద్ధికి నిధులు ఇవ్వాలని కోరారు. యార్లగడ్డ విజ్ఞప్తి మేరకు స్పందించిన ప్రసాద్ పదవీవిరమణకు రెండు రోజుల ముందు రూ.2.25 కోట్ల నిధులను గన్నవరం సామాజిక వైద్యశాల అభివృద్ధికి కోల్ ఇండియా సిఎస్ఆర్ నిధులను మంజూరు చేశారు. ఈ నిధులతో గన్నవరం సామాజిక వైద్యశాలలో కొత్తగా నాలుగు ఓపి రూములు నిర్మాణానికి రూ.60 లక్షలు, రక్త నిల్వ గది రూ.15 లక్షలు, ఆఫీసు రూమ్ రూ. 12 లక్షలు, ఎమర్జెన్సీ రూమ్ రూ.15 లక్షలు, బయో మెడికల్ వేస్ట్ రూమ్ రూ.10 లక్షలు, పోస్టుమార్టం గది రూ. 6 లక్షలు, ఎన్బిఎస్యు రూ.12 లక్షలు, సిపాప్ ఫర్ న్యూ బోర్న్ రూ.2.91 లక్షలు, ప్లంబింగ్ పనులకు రూ. 5లక్షలు, రూ.7 లక్షల ఖర్చుతో విద్యుదీకరణ పనులుతోపాటు అధునాతన డెంటల్ చైర్ రూ.3 లక్షలు, అల్ట్రాసౌండ్ మిషన్, స్టాఫ్ నర్స్, హెడ్ నర్స్, డ్యూటీ డాక్టర్స్, ఫిజియోథెరపీ, లేబర్ తదితర గదుల నిర్మాణం, వైద్యచికిత్సలకు అవసరమైన అదునాతన వైద్య పరికరాల ఏర్పాటుకు ఈ రూ. 2.25 కోట్ల నిధులను వెచ్చించనున్నారు. త్వరలో టెండర్లు పిలిచి పనులు ప్రారంభించానున్నారు. తన విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించి వైద్యశాలకు నిధులు మంజూరు చేసిన చైర్మన్ పోలవరపు ప్రసాద్ కు ఈ సందర్భంగా యార్లగడ్డ ధన్యవాదాలు తెలిపారు. ఇదిలా ఉండగా గన్నవరంలోని హెచ్ సి ఎల్ సంస్థ సిఎస్ఆర్ నిధులను గత ప్రభుత్వ హయాంలో మచిలీపట్నం, గుడివాడ నియోజకవర్గాలకు కేటాయించగా ఎమ్మెల్యే పదవి చేపట్టిన వెంటనే వెంకటరావు హెచ్సీఎల్ సంస్థ యాజమాన్యంతో సంప్రదింపులు జరిపి గన్నవరం ప్రభుత్వ వైద్యశాలలో వసతుల కల్పనకు నిధులు కేటాయించాలని కోరారు. యార్లగడ్డ విజ్ఞప్తి మేరకు స్పందించిన హెచ్సీఎల్ సంస్థ రూ.17.25 లక్షలు నిధులను ఈ వైద్యశాల అభివృద్ధికి మంజూరు చేసింది. ఈ నిధులు రూ. 1.36 లక్షలతో థైరాయిడ్ పరీక్ష యంత్రం, రూ. 6.46 లక్షలతో జనరేటర్, రూ. 2.51లక్షల ఖర్చుతో ఆర్వో ప్లాంట్ ఏర్పాటు చేసారు. వీటితోపాటు శిధిలావస్థకు చేరిన వైద్యశాల ప్రహరీ గోడ ఎంట్రన్స్ గేటు పునర్నిర్మాణ పనులకు యార్లగడ్డ ఆదేశాల మేరకు మండల పరిషత్, గ్రామపంచాయతీ రూ. 30 లక్షల కేటాయించగా ఈ పనులు దాదాపు పూర్తికావచ్చాయి. ఎన్నో ఏళ్లుగా నిర్లక్ష్యానికి గురైన గన్నవరం వైద్యశాలకు ఎమ్మెల్యే యార్లగడ్డ ప్రత్యేక శ్రద్దతో అధునాతన వసతులు సమకూరుతున్నాయి.

# ఘనంగా ప్రపంచ మేధావి, భావి భారత విధాత - డాక్టర్. బి. ఆర్. అంబేద్కర్ 69వ వర్ధంతి కార్యక్రమం







**జనసముద్రంన్యూస్, మాచర్ల, డిసెంబర్ 6**

మాల మహానాడు మాచర్ల నియోజకవర్గ ఉద్యోగ సంఘం అధ్యక్షులు చింతమళ్ళ శ్రీనివాసరావు, మాల మహానాడు మాచర్ల పట్టణ అధ్యక్షులు దొడ్డా చంద్రశేఖరరావు ఆధ్వర్యంలో 25వ వార్డు వారు అంబేద్కర్ 70వ వర్ధంతి సందర్భంగా విగ్రహానికి పూలదండలు వేయటం జరిగింది. అనంతరం మాచర్ల ప్రభుత్వాసుపత్రిలో ఉన్న రోగులకు డాక్టర్ కె.పి.చారి మరియు బత్తుల.సురేష్ బ్రెడ్లు, అరటిపండ్లు అందజేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో దొడ్డా.దుర్గారావు, దొడ్డా.సాంబశివ రావు, చింతమళ్ళ.శ్రీనివాసరావు, బుట్టి.మారుతి కిరణ్, చింతమళ్ళ.బ్రహ్మానాయుడు,మామిళ్ళపల్లి.మల్లికార్జున, అందుగుల.అనిల్, బొమ్మల.ఆంజనేయులు, దాసరి.దుర్గారావు, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎట్టకేలకు తెరుచుకున్న ,,సర్దార్ వల్లభాయ్ పటేల్ బ్రిడ్జి,, సంతోషం వ్యక్తం చేస్తున్న ద్విచక్ర వాహాదారులు




**జనసముద్రం న్యూస్,పోర్ట్ ఏరియా,విశాఖపట్నం,డిసెంబర్7**

ఇంచుమించు ఇంచుమించు 2సంవత్సరాలు కాలంగా మరమ్మతులు నిమిత్తం వాహనాల రాకపోకలను ఆపివేసిన నావెల్ డాక్యార్డు ప్రాంతంలో వున్న నావెల్ డాక్యార్డు బ్రిడ్జి మరమ్మతులు పూర్తిచేసి తిరిగి వాహనాల రాకపోకలను అనుమతించినందుకు ఈ ప్రాంతం వైపుగా నిత్యం రాకపోకలు సాగించే ప్రజలు కార్మికులు విద్యార్థులు పలువురు ద్విచక్ర వాహనదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు,,కానీ బ్రిడ్జి పై వున్న రోడ్డు ను బ్రిడ్జి కి ఇరువైపుల పోర్ట్ రైల్వే బ్రిడ్జి వైపు కరెంట్ టవర్ వైపు ఒక్కొక్క అడుగు విస్తరించి ఉంటే బాగుండేది అనే అభిప్రాయాన్ని డాక్యార్డ్ శిప్యరడ్ హెచ్పిసియెల్ స్టీల్ ప్లాంట్ కార్మికులు వ్యక్తం చేశారు,, పాత బ్రిడ్జి మీద రోడ్డు ఎంత తక్కువ వెడల్పు గా ఉండేదో అదే వెడల్పు తో ఇప్పుడు కొత్త బ్రిడ్జి నీ నిర్మించారు అని చెప్పారు,,ఇంతకు ముందు లాగే ఇప్పుడు కూడా బ్రిడ్జి మీద ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ఇప్పుడు ఇంకా ట్రాఫిక్ పెరిగింది అని కాబట్టి వాహనదారులు కొంత జాగ్రత్తగా బ్రిడ్జి పై నుంచి ప్రయాణించాలి అని చెప్పారు,,ఏది ఏవైనా బ్రిడ్జి నీ ప్రారంభించడం తాము ఇప్పటి వరకు ప్రయాణించే దూరం ఇంచుమించు 7కిలోమీటర్లు తగ్గింది అని ఫలితం పెట్రోల్ డీజిల్ కొంత ఆదా అయ్యే అవకాశం ఉంది అని చెప్పారు,,

# బాలాజీనగర్ తండా సర్పంచ్ అభ్యర్థి గా కాంగ్రెస్ పార్టీ తరపున నామినేషన్ వేసిన మొఘావత్ కిసన్



**జనసముద్రంన్యూస్, పిఏపల్లి మండలం, డిసెంబర్ 6**

నల్గొండ జిల్లా పిఏపల్లి మండలం లోని బాలాజీనగర్ తండా సర్పంచ్ అభ్యర్థి గా మెఘావత్ కిసన్ కాంగ్రెస్ పార్టీ తరపున నామినేషన్ దాఖలు చేశారు.

ఈ నామినేషన్ కార్యక్రమంలో రామకోటి నాయక్ పలువురు బాలాజీనగర్ తండా వాసులు పాల్గొన్నారు. తండా వాసులు ఎక్కువ మంది కిసన్ వైపే మొగ్గు చూపుతున్నారని సమాచారం.

# భూమి పూజ చేసిన లంక సత్యనారాయణ



భూమి పూజ చేస్తున్న లంక సత్యనారాయణ.

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా డిసెంబర్ 6 ద్వారకాతిరుమల.**

గోపాలపురంన ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు ప్రత్యేక కృషితో ద్వారక తిరుమల మండలం బుట్టాయగూడెం సత్తాల గ్రామ పంచాయతీ కార్యాలయ భవనల నిర్మాణనికి ఒక్కొక్క భవనానికి 32 లక్షలు చొప్పున 64 లక్షల రూపాయల తో కేంద్ర నిధులు ఆర్ జి ఎస్ ఏ 22 లక్షలు ఉపాధిహామీ నిధులు 7 లక్షలు మొత్తం 32 లక్షల నిధులతోశనివారంరాష్ట్రకమ్మకార్పొరేషన్డైరెక్టర్ లంకా సత్యనారాయణ రెండు చోట్ల భూమి పూజ చేశారు .ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కేత సుబ్రమణ్యం , జడ్పీటీసీ శ్యామ్యులు ,ఎంపీడీవో ప్రకాష్ ,పంచాయతీ రాజ్ ఏఈ వెంకటేశ్వర రావు ,గోపాలపురం

నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షులు ఇమ్మడి రత్నజి ,గోపాలపురం నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు పాతూరి సహృదయ ,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మట్టపర్తి రూపేష్ కుమార్, మండల పార్టీ ఉపాధ్యక్షులు గురజాల చంద్రరావు , మండలం ఐ టి డి పి అధ్యక్షులు ఏపూరి కిషోర్ ,గ్రామ పార్టీ అధ్యక్షులు కేతగౌరీశ్వరరావు , గ్రామ జనసేన పార్టీ అధ్యక్షులు చిలకా సతీష్ ,మండల పార్టీ నాయకులు నాదెళ్ల వేణు ,నాదెళ్ల వెంకటేశ్వరరావు, బోట్ల సాయి,ఇళ్ల బెనర్జీ, గుత్తులు శ్రీను, సిహెచ్ నాగభూషణం , యాంద్ర రెడ్డి, స్థానిక సచివాలయం సిబ్బంది,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గదబపాలెం స్మశానవాటిక దారి సమస్యపై ఎమ్మెల్యేకు గ్రామస్తుల వినతి.



**కొయ్యూరు,జనసముద్రం న్యూస్.డిసెంబర్,తేది 6:**

అల్లూరి జిల్లా,కొయ్యూరు మండలం, గదబపాలెం పంచాయతీ పరిధిలోని గదబపాలెం గ్రామంలో స్మశాన వాటికకు దారి సమస్య గ్రామస్థులను ఇబ్బందులకు గురి చేస్తోంది.స్మశానవాటికకు వెళ్లేందుకు ప్రత్యేక రహదారి లేకపోవడంతో గ్రామ ప్రజలు రైతుల పంట పొలాల మధ్యగానే వెళ్లాల్సి వస్తోంది.ఈ నేపథ్యంలో గ్రామ పెద్దల ఆధ్వర్యంలో గ్రామస్తులు శనివారం పాడేరు నియోజకవర్గ ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వరరాజుని కలిసి రాతపూర్వకంగా సమస్యను వివరించి వినతిపత్రాన్ని సమర్పించారు.

ఈ సమస్యపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారాని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో ఉల్లి రాంమూర్తి చేతుల మీదుగా దౌనూరు ఎంపీటీసీ బిడిజన అప్పారావు,చింతపల్లి మండల పార్టీ అధ్యక్షులు గణబాబు,గాంధీ,పంద్రా గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

# న్యాయం కోసం నిరాహార దీక్షలు - ఒంటిమిట్టలో జేపీసీ ఉద్యమ సమరం

- ఒంటిమిట్ట పోరాటానికి నాంది - రామాలయం సాక్షిగా రిలే దీక్షలు ప్రారంభం
- కడపలోనే ఒంటిమిట్టను కొనసాగించాలి, లేదా రాజంపేటను జిల్లా కేంద్రం చేయాలి -: జేపీసీ స్పష్టం
- 85 కిలోమీటర్ల శిక్ష ఒంటిమిట్ట ప్రజలకు ఎందుకు?
- ధర్మపోరాటంలో కోదండరామస్వామి అండ
- అన్ని వర్గాలను కలుపుకొని ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం





**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, డిసెంబరు 6:**

ఒంటిమిట్టను కడప జిల్లా నుంచి తొలగించి అన్నమయ్య జిల్లాలో కలపడం ఒంటిమిట్ట ప్రజల జీవితాలతో ఆడుకోవడమేనని ప్రజలు తీవ్రంగా మండిపడ్డారు. ప్రజాభిప్రాయాన్ని లెక్కచేయకుండా, కేవలం కాగితాలపై తీసుకున్న ఈ నిర్ణయానికి వ్యతిరేకంగా ఒంటిమిట్ట జేపీసీ ఆధ్వర్యంలో శ్రీ కోదండరామస్వామి ఆలయం వెనుకవైపున రిలే నిరాహార దీక్షలు శనివారం ప్రారంభమయ్యాయి.

ఈ దీక్షలో మొదటి రోజుఒంటిమిట్ట చెరువు సంఘం అధ్యక్షుడు పాటూరు గంగిరెడ్డి, ఉపాధ్యక్షుడు కట్టా యానాదయ్య, లక్ష్మీ నరసయ్య, సామ్రాట్ సుబ్బారెడ్డి, చంద్రపాల్, సాంబయ్య తదితరులు ముందుండి నాయకత్వం వహించారు.

ఒంటిమిట్ట ప్రస్తుతం కడప జిల్లాలో కొనసాగుతున్నా, దానిని తీసుకెళ్లి అన్నమయ్య జిల్లాలో కలపడం వల్ల ప్రజలకు తీవ్ర అన్యాయం జరిగిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అన్నమయ్య జిల్లా హెడ్‌క్వార్టర్ రాయచోటి కాగా, ఒంటిమిట్ట నుంచి అక్కడికి 80 కిలోమీటర్లకు పైగా దూరం ప్రయాణించాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీని వల్ల విద్యార్థులు సర్టిఫికెట్లు, పరీక్షల పనులు, స్కాలర్‌షిప్ నిర్ధారణలకు తిరగాల్సి వస్తుండగా, ఉద్యోగులు ధ్రువపత్రాలు, కార్యాలయ పనుల కోసం రోజులు వృథా చేసుకోవాల్సి వస్తోంది. రైతులుభూవివాదాలు, పంట బీమా, నష్టపరిహారాలు, పథకాల కోసం పడే కష్టాలు వర్ణనాతీతమని, వృద్ధులు, మహిళలు, పేద ప్రజలకు ఈ ప్రయాణ భారం తట్టుకోలేనిదిగా మారుతుందని తెలిపారు.

"ఇది పరిపాలనా మార్పు కాదు ఇది ప్రజల జీవితాల పైన కొడుతున్న గట్టి దెబ్బ" అని జేపీసీ నాయకులు పేర్కొన్నారు. "వందల ఏళ్ల చరిత్ర, పరమ పవిత్రత కలిగిన ఒంటిమిట్టను ఇలా పక్కకు నెట్టడం అంటే ప్రజల ఆత్మగౌరవాన్ని అవమానించడమే. మా ప్రాంతానికిఎలాంటి సదుపాయాలు తీసుకురాకుండా, దూరమైన రాయచోటికి తిప్పడం అంటే అభివృద్ధి కాదు వెనుకంజ" అని మండిపడ్డారు.

"ఒంటిమిట్టనుమళ్లీ కడప జిల్లాలోనే కొనసాగించాలి. ఒకవేళ అన్నమయ్య జిల్లాలోనే ఉంచాలనుకుంటే, ప్రజలకు దగ్గరగా ఉండే రాజంపేటను జిల్లా కేంద్రంగా మార్చాలి. అంతే తప్ప రాయచోటి కేంద్రంగా కొనసాగితే మా మండలం అన్ని రంగాల్లో పూర్తిగా అణగారిపోతుంది" అని తేల్చిచెప్పారు. కోదండరామస్వామి తమకు అండగా ఉన్నారని, న్యాయం జరిగే వరకు రిలే నిరాహార దీక్షలు ఆగవని, అవసరమైతేఆమరణదీక్షలకుసిద్ధమనిహెచ్చరించారు. ఇది కేవలం నిరసన కాకుండా, ఒంటిమిట్ట భవిష్యత్తును కాపాడుకునే ఆత్మగౌరవ ఉద్యమంగా మారుతోందని స్థానికులు స్పష్టం చేస్తున్నారు.

ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి, ఒంటిమిట్ట ప్రజల వేదనను అర్థం చేసుకుని, వెంటనే జిల్లా నిర్ణయాన్ని పునఃసమీక్షించాలని, లేదంటే జాక్ కి పూర్తి రూపాన్ని తీసుకొచ్చి ఈ ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని చెప్పారు.

ఉద్యమానికి సంఘీభావం రిలే నిరాహార దీక్ష స్థలికి వెళ్లి మోదుగుల పెంచలయ్య, గజ్జల నరసింహారెడ్డి, అడ్వకేట్ రామదాసు,మావిళ్ళ ఈశ్వరయ్య, ఎస్వి రమణ,బొబ్బిలి రాయుడు, భాను ప్రకాష్ రాజు, తుమ్మల కుంట్ల ఈశ్వరయ్య, రఘురాం రెడ్డి, సుబ్బరాయుడు, శెట్టిపల్లి నరసింహులు, రోశయ్య, బాల మునయ్య, గజ్జల శ్రీనివాసులు, మామిళ్ల కిట్టయ్య, వెంకటేష్ తదితరులు మద్దతు తెలిపారు.

# నేల సంరక్షణ మన బాధ్యత ఆరోగ్యకరమైన నగరాలకు ఆరోగ్యకరమైన నేలలు సెయింట్ జోసెఫ్ మహిళా కళాశాలలో ప్రపంచ మట్టి దినోత్సవం




**,జనసముద్రం న్యూస్ జ్ఞానపురం, విశాఖపట్నం,డిసెంబర్7,**

ప్రతి సంవత్సరం డిసెంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా ప్రపంచ మట్టి దినోత్సవంను జరుపుకుంటారు. జీవనానికి, ఆహార భద్రతకు, పర్యావరణ రక్షణకు ఆరోగ్యకరమైనమట్టిఎంతముఖ్యమో తెలియజేయడమే దీని లక్ష్యం. మొక్కల పెరుగుదలకు తోడ్పడటం, నీటిని వడకట్టడం, కార్బన్‌ను నిల్వ చేయడం, జీవ వైవిధ్యాన్ని పెంచడం వంటి అనేక కీలక సేవలను మట్టి అందించే జీవవ్యవస్థగా ఇది గుర్తు చేస్తుంది. ఈ సందర్భంగా సెయింట్ జోసెఫ్ మహిళా కళాశాల (స్వయం ప్రతిపత్తి), విశాఖపట్నం లోని వ్యవసాయ శాస్త్ర & గ్రామీణ అభివృద్ధి విభాగం, బోటనీ విభాగం, గ్రీన్ గ్లోబ్ నేచర్ క్లబ్ మరియు ఎన్ఎస్ఎస్ యూనిట్ సంయుక్తంగా "అడ్వాన్స్డ్ ప్లాంట్ ప్రాపగేషన్ టెక్నిక్స్" పై వర్క్‌షాప్‌ను నిర్వహించి, అనంతరం మట్టి సంరక్షణపై అవగాహన ర్యాలీను చేపట్టాయి.వృక్షశాస్త్ర విభాగం హెచ్ఓడీ డాక్టర్ కె. మాణిక్య కుమారి మరియు వ్యవసాయ శాస్త్ర ఇన్‌ఛార్జ్ శ్రీమతి ఊర్మిళ ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేశారు. ఈ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్ గా పాల్గొన్న శ్రీమతి కె. ఉమ బాల, అకడమిక్ కోఆర్డినేటర్, డాల్ఫిన్ నేచర్ కన్జర్వేషన్ సొసైటీ,విశాఖపట్నం,విద్యార్థులకు మట్టి ప్రాముఖ్యత, మొక్కల పెరుగుదలలో దాని పాత్ర మరియు ఆహార పంటల సాగులో మట్టి ఆరోగ్యం ఎలా ప్రభావం చూపుతుందో వివరించారు. అలాగే లేయరింగ్, గ్రాఫ్టింగ్ వంటి పెంపక విధానాల ప్రత్యక్ష ప్రదర్శన కూడా చేశారు.

వర్క్‌షాప్‌లో మట్టి ఎరోషన్ తగ్గించడం, కాలుష్యం నియంత్రణ, నీటి చొరబాటు సామర్థ్యాన్ని పెంచడం, మట్టి ఫర్టిలిటీని మెరుగుపరచడం వంటి సస్టైనబుల్ సోయిల్ మేనేజ్‌మెంట్ పద్ధతుల పై ప్రత్యేకంగా దృష్టి సారించారు. మట్టి జీవ వైవిధ్య రక్షణలో, కార్బన్ నిల్వ సామర్థ్యాన్ని పెంచడంలో కీలక పాత్ర వహిస్తుందని కూడా పేర్కొన్నారు.

ప్రపంచ మట్టి దినోత్సవం–2025 యొక్క ప్రధాన థీమ్ "హెల్తీ సోయిల్స్ ఫర్ హెల్తీ సిటీస్". పట్టణాల్లో మట్టి వర్షజలాలను గ్రహించడం, ఉష్ణోగ్రత నియంత్రణ, కార్బన్ నిల్వ, వాయు నాణ్యత మెరుగుదల, పచ్చదనాన్ని పెంపొందించడం వంటి అనేక సేవలను అందిస్తుంది. కాబట్టి పర్యావరణ హిత పట్టణ నిర్మాణానికి పాలకులు, సంస్థలు, పౌరులుఅందరూ కలిసి పరిసరాల రూపకల్పనను మట్టిని కేంద్రంగా చేసుకొని పునర్నిర్మించాల్సిన అవసరం ఉందని ఈ దినం సందేశాన్ని ఇస్తుంది. కార్యక్రమ అధికారి డా. కె. మనిక్య కుమారి నాయకత్వంలో వ్యవసాయ శాస్త్ర విభాగం అధ్యాపకులు, విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, గ్రీన్ గ్లోబ్ నేచర్ క్లబ్ సభ్యులు గ్నానపురం ప్రాంతంలోభారీ ర్యాలీ నిర్వహించి, మట్టి సంరక్షణపై నినాదాలు చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. సిస్టర్ షైజీ ,వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సిస్టర్ హేమ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన అధ్యాపకులనూ, విద్యార్థులనూ అభినందించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాస్త్ర విభాగం అధ్యాపకులు శ్రీమతి ఉర్మిళ, శ్రీమతి తేజస్విని, శ్రీను, బోటనీ విభాగం అధ్యాపకులు డా. ఎన్. నాగరాజు, డా. ఎం. పద్మ సుందరి సహా అనేకమంది విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# అంబేద్కర్ సేవలు అజరామరం

- -అంబేద్కర్ ఆశయాలను ఆచరణలో కొనసాగిద్దాం...
- -నేడు అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ అమర్ హై అంటూ నినాదాలు.
- -ఆయన విగ్రహానికి నివాళులర్పించిన నాయకులు.



**కుందుర్పి, డిసెంబర్ 6, జనసముద్రం న్యూస్ :**

భారతదేశానికి భారత రాజ్యాంగ నిర్మాత చేరవేసిన సేవలు రాజారామరామణి అజరామరం అని కెంచంపల్లి, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు, జిపి ,పెద్దోబులేష్ కొనియాడారు.

భారత రాజ్యాంగ నిర్మాత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి,దేశానికిప్రజాస్వామ్య స్ఫూర్తిని విశ్వవ్యాప్తం చేసిన మహోన్నత కీర్తి శిఖరం భారతరత్న, డాక్టర్,బి,ఆర్, అంబేద్కర్ ని,ఆయన ఆశయాలను ఆచరణలో ముందుకు కొనసాగిద్దామని వక్తలు ప్రజలకు పిలుపునిచ్చారు.

శనివారం డిసెంబర్ 6న డాక్టర్స్ బాబా సాహెబ్ అంబేద్కర్ 69వ, వర్ధంతి సందర్భంగా.తొలత అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.

అంబేద్కర్ నిలువెత్తు కాంస్య విగ్రహానికి పూజలు చేసి కొబ్బరికాయను నాయకులు కొట్టారు. జిల్లా కార్యదర్శి,మాల, మల్లికార్జున ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.అంబేద్కర్ ఆశయాలను ఆచరణలో కొనసాగించినప్పుడే ఆయనకు నిజమైన నివాళులు దత్తఅన్నారు. ఆదిశగా మనమందరం ముందుకు పయనించాలని ఆయన పిలుపునిచ్చారు.

టిడిపి, కాంగ్రెస్ పార్టీ లు ఆధ్వర్యంలో నెరువేరుగా అంబేద్కర్ విగ్రహానికి పూల మాధవి వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈకార్యక్రమంలోకాంగ్రెస్ నాయకులు , పెద్ద ఓబులేష్, మర్రిస్వామి, మంజు, తమన్న,కరియన్న, మల్లి, తదితరులు పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో మండలఅధ్యక్షులు,కుందుర్పిమండల అధ్యక్షులు, ఎం, నరసింహులు, ఉపాధ్యక్షులు, ఏం, సోమనాథ్, ఉపాధ్యక్షులు ఎం, నాగరాజు , ఎం, వెంకటేషులు, మలయనూరు ఈరన్న, ఎనుముల దొడ్డి మల్లికార్జున, ఎం, ఎస్, ఎన్, సోమనాథలు పాల్గొంటున్నారు.

# 55 మంది అనారోగ్య బాధితులకు రూ:49.44 లక్షల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన మంత్రి మండిపల్లి







**రాయచోటి జనసముద్రం న్యూస్ డిసెంబర్ 6**

శనివారం రోజు ఉదయం పట్టణంలోనే మంత్రిగారి క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి కింద 55 మంది లబ్ధిదారులు వైద్య ఖర్చుల నిమిత్తం...రూ.49,44,687/-విలువైనసీఎంఆర్ఎఫ్ చెక్కులు అందించిన రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఇప్పటివరకు కూటమి ప్రభుత్వం ఏర్పడిన నుండి 7 కోట్ల 30 లక్షల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందించిన ఘనత మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ది..

చెక్కులు పంపిణీ సందర్భంగా వైద్య సహాయం అందుకున్న రోగుల ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని వారి యోగక్షేమాలను ప్రత్యక్షంగా అడిగి తెలుసుకున్నాను. నిరుపేదల ఆరోగ్య సమస్యలను పరిష్కరించడానికి కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుంది..

ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు గాజుల ఖాధర్ భాష, పి. మదన్ మోహన్ రెడ్డి, గండికోట సుధాకర,మదన తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంబేద్కర్ వర్ధంతి నిర్వహించిన మాల సంఘీకులు






**జనసముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,డిసెంబర్ 06.**
ప్రపంచ మేధావి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69 వ వర్ధంతి కార్యక్రమాన్ని స్థానిక మాల సంఘం నాయకుడు బొబ్బిలి చంద్రశేఖర రావు ఘనంగా నిర్వహించారు. బొబ్బిలి చంద్రశేఖర్ రావు మాట్లాడుతూ అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని సామాజిక,ఆర్థిక , స్వేచ్ఛ ,సమానత్వం వంటివి భారత రాజ్యాంగంలో పొందుపరచటం ద్వారా ప్రజలందరికీ సామాజిక న్యాయం జరుగుతుందని కొనియాడారు. అంబేద్కర్ దేశ ప్రజలకు భౌతికంగా దూరమైనప్పటికీ దేశ ప్రజలకు అందించిన రాజ్యాంగం రూపంలో బ్రతికే ఉంటాడు అని కొనియాడారు.
ఈ కార్యక్రమంలో స్థానిక మాల సామాజిక వర్గ కార్యకర్తలు పురాణం శ్రీను, రామచందర్, యల్లమంద, సాగర్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు

# హక్కుల ప్రదాత అందుకో మా వందనాలు అక్కయ్య బుట్టి

## మాల ఐక్య వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి.

## ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు.

**జనసముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి,డిసెంబర్ 06.**
అనుక్షణం హక్కుల కోసం పోరాటం, అనునిత్యం ప్రజల పక్షం, కోట్లమంది భవితకు భరోసా కోసం తనను తాను బలిదానం చేసుకున్న బలి చక్రవర్తి, వందలఏళ్లనాటివివక్షనుకూకటి వేళ్ళతో పెకిలించేందుకై కన్న పేగును(సొంత పిల్లలను పోగొట్టుకున్న)
తెంచుకున్న కృషీవలుడు, శతాబ్దాల నుండి
భరతభూమిని పట్టి పీడిస్తున్న మనువు చీడను
దశాబ్దాలపాటుచీల్చి చెండాడిన నిత్య పోరాటయోధుడు, మహిళల హక్కుల కొరకై న్యాయశాఖ మంత్రి పదవికి రాజీనామా చేసి వందలమంది మనువాద పాలకులకు ఎదురొడ్డి నిలిచి సాధించిన సంఘసంస్కర్త, భిన్న సంస్కృతులు,విభిన్న ఆచారాలు కలిగిన భరత ఖండాన్ని రాజ్యాంగం ద్వారా ఏకీకృతం చేసిన సమరయోధుడు,
నీ త్యాగం వెలకట్టలేనిది,
నీ జ్ఞానం ఎల్లలు లేనిది,
నీ కీర్తి అజరారామం,
నీ సేవలు ఎన్నతగినవి,
నీ మాటలు మేలుకరమైనవి,



నీ ఆలోచనలు అనంతమైనవి,
నీ మరణం అనంత సాగరంలో దుఃఖ మేథో మథనం,
నీ మరణం 145 కోట్ల భారతీయులకు తీరని శోకం...
మహనీయుని స్మృతిలో..



# రామాపురం నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన శివకుమార్

**రామాపురం జనసముద్రం న్యూస్ డిసెంబర్ 6**
అన్నమయ్య జిల్లా రామపురం మండలం నూతన ఎస్ ఐ గా బాధ్యతలు చేపట్టిన శివకుమార్ ఈయన ఇంతకు మునుపు మదన పల్లి 2 నందు పనిచేసి అక్కడ నుండి బదిలీపై ఇక్కడికి వచ్చారని తెలిపారు. ఆయన మాట్లాడుతూ గంజాయి రవాణా, మారకద్రవ్యాలు తీసుకోవడం, దొంగతనాలు చేయడం, అసాంఘిక కార్యక్రమాలపై ఉక్కు పాదం మోపుతామని ఆయన తెలియజేశారు

# ప్రజలకు హక్కులు గౌరవం ఇవ్వడం అని ప్రపంచానికి చాటి చెప్పిన డా బి ఆర్ అంబేద్కర్ గన్నవరం జెడ్పీటీసీ అన్నవరపు ఎలిజబెత్ రాణి



**గన్నవరం జనసముద్రం ప్రతినిధి సురేష్**
ప్రపంచానికి నిజమైన దేశనిర్మాణం అంటే ప్రజలకు అవకాశాలు, హక్కులు, గౌరవం ఇవ్వడం అని ప్రపంచానికి చాటి చెప్పిన గొప్ప మేధావి భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్. ఆ స్ఫూర్తి తో అణగారిన వర్గాల ఆశలను రాజ్యాంగంగా మలిచిన దార్శనికుడు అని ఈ రోజు గన్నవరం జెడ్పీటీసీ అన్నవరపు ఎలిజబెత్ రాణి తన కార్యాలయంలో ఆయన వర్ధంతి సందర్భంగా అన్నారు. ఆమే మాట్లాడుతూ నేడు రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ వర్ధంతి జరుపుకోవటం మన దేశంలోనే కాదు ప్రపంచ దేశాలు కూడా విగ్రహాలు వర్ధంతు లు జరుపుకుంటున్నారు అని ఆమె అన్నారు. ఆయన అందరివాడు అనే విషయం కొందరు తెలియక చాటుగా మాట్లాడేవారేగానీ బహిరంగంగా ఎవరు మాట్లాడలేని పరిస్థితి మనం చూస్తున్నాం. అన్నారు
భారత రాజ్యాంగ లక్ష్యాలను అమలు చేయడమే అంబేద్కర్ కు అసలైన నివాళి. రాజ్యాంగం చెప్పిన ఫండమెంటల్ రైట్స్ అందరికీ విద్య, వైద్యం, మహిళా సాధికారత, సామాజిక న్యాయం అందించిన ప్రభుత్వం వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వమే. చంద్రబాబు పాలనలో నేటి కూటమి ప్రభుత్వం రాజ్యాంగానికి తూట్లు పొడుస్తోంది అని ఆమే అన్నారు. అందరికీ సమాన అవకాశాలు లభించాలని అంబేద్కర్ రాజ్యాంగంలో ప్రాథమిక హక్కులను కల్పించారు.
అందులో ప్రధానమైనది విద్యా హక్కు అని వైఎస్ జగన్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా పనిచేసినప్పుడు దళిత బలహీన వర్గాలు, అగ్రవర్ణాల్లోని పేదలు చదువుకోవాలని, అందరికీ సమాన విద్యా అవకాశాలు ఉండాలని నాడు నేడు ద్వారా ప్రభుత్వ పాఠశాలలను ఆధునీకరించారు నేడు విద్యను పేదలకు అందని ద్రాక్షగా చంద్రబాబు మార్చారు అని ఆమే అన్నారు. ఇటువంటి పాలనకు ప్రజలు తొందరలోనే గుణపాఠం చెపుతారని అని ఆమే అన్నారు. ఈకార్యక్రమంలో వై ఎస్ ఆర్ పార్టీ జిల్లా మహిళా సంఘం కార్యదర్శి మణెమ్మ, కునపరెడ్డి రజిని, ఈద పద్మ, మేరీ, ఎలీషా, జుటు ఇండస్ట్రియల్ క్రియేషన్ అధ్యక్షురాలు అన్నవరపు జయ లక్ష్మీ, నాగ మణి, తదితరులు పాల్గొన్నారు.

# పేదల తలరాతను మార్చే ఆయుధమే చదువుతోనే సాధ్యం.

## -ప్రపంచాన్ని శాసించే ఆయుధం చదువు ఒక్కటే: జయన్న.



**కుందుర్పి, డిసెంబర్ 6,జన సముద్రం న్యూస్**
సమాజంలో పేదల తలరాతను మార్చే శక్తి వంతమైన ఆయుధం ఏదైనా ఉంది అంటే అది కేవలం చదువు ఒక్కటేనని సమాజ సేవకుడు , యువశక్తి కంప్యూటర్ శిక్షణ సంస్థ, డైరెక్టర్, యర్రగుంట జయన్న పేర్కొన్నారు.
శనివారం మండల పరిధిలోని యర్రగుంట గ్రామ వాసి,ఉరవకొండ గురుకుల పాఠశాలలో ఘనంగా మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ ఉరవకొండ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ కు ప్రిన్సిపాల్ జ్ఞాన ప్రసూన సభా అధ్యక్షత వహించారు.
ముఖ్య అతిథులుగా ఉరవకొండ యంపిడిఓ రవి ప్రసాద్ కుమార్ , యువశక్తి కంప్యూటర్ శిక్షణ సంస్థ ,డైరెక్టర్ ,టి.జయన్న హాజరయ్యారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ. విద్యార్థులు బావి భారత పౌరులు బాగా చదువుకుని ఉన్నత స్థాయికి చేరుకుని సమాజానికి ఉపయోగపడే విధంగా ఎదగాలని యంపిడిఓ తెలిపారు.
అనంతరం జయన్న మాట్లాడుతూ విద్యార్థి దశ చాలా అమూల్యమైన దశ, చిన్నప్పటి నుంచి నీతి నిజాయితీతోనైతికవిలువలనుపాటించేలాచదువుకుని ఒక లక్ష్యం ఏర్పరుచుకుని ,ఆ లక్ష్యం వైపు ముందుకు అడుగులు వేయాలని కోరారు.తల్లి దండ్రులు కూడా విద్యార్థుల ప్రవర్తన ను పరిశీలిస్తూ మంచి మార్గంలో పయనించే విధంగా ఇంటి నుంచి అలవాటు చేయాలిన్నారు,అదే విధంగా విద్యార్థులు కూడా మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని అలవరుచుకుని నూతన నైపుణ్యాలను పెంపొందించుకోవడానికి నిరంతరం కృషి చేయాలని కోరారు.అనంతరం ప్రిన్సిపాల్ జ్ఞాన ప్రసూన విద్యార్థుల మార్కులు ప్రోగ్రెస్ రిపోర్ట్ లను పేరెంట్స్ కి వివరించారు.నైపుణ్యం కనబరిచిన విద్యార్థులకు అతిథులు చేతులు మీదుగా బహుమతులు అందజేశారు.అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు.ఈ కార్యక్రమంలో స్కూల్ కమిటీ ఛైర్మన్ మరియు వైస్ చైర్మన్ హరీష్ కుమార్, చంద్రశేఖర్, మరియు అధ్యాపకులు, విద్యార్థులు, వాళ్ళ తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# అవినీతికి పాల్పడే అధికారులను విధుల నుంచి తొలగించాలి

- **అవినీతికి సంపూర్ణంగా అడ్డుకట్ట వేయాలంటే కారాగార శిక్ష వేయాలి.**
- **ఇలా వ్యవహరిస్తే ప్రతి ఒక్కరికి సిగ్గు రావాలి.**
- **అవినీతి పాల్పడం కన్నా అడుక్కొని తినడం నాయనం.**
- **అవినీతి తారాస్థాయికి చేరింది.**



**కుందుర్పి, డిసెంబర్ 6, జనసముద్రం న్యూస్ ,:**
సమాజంలో నానాటికి అవినీతి తారాస్థాయికి చేరిందని, అవినీతికి పాల్పడే అధికారులను విడుదల నుంచి తొలగించాలని ప్రభుత్వాలను ఆర్టిఐ నాయకుడు, బి, గోపాల్ డిమాండ్ చేశారు.
హనుమకొండ ఏసీబీ వలలో అడిషనల్ కలెక్టర్ ఇన్చార్జి డియో యూనిట్ రెడ్డితో పాఠశాల అనుమతి పునరుద్ధరణ కోసం 60000 లంచం
తీసుకుంటుండగా రెడ్ హ్యాండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నారని వివరించారు.
ఈ ఘటన తనను తీవ్రంగా కలిచి వేసినదని చెప్పారు.ఈ సందర్భంగా ఆయన మనం విలేకరితో ప్రత్యేకంగా మాట్లాడారు. ఇలాంటి నీచులను దేశంలో డిమాండ్ చేశారు. ద్వారా మన దేశం వెనకబడి పోతుందన్నారు. ఇలాంటి వ్యక్తులను చీకటి గదిలో ఉంచాలని కోరారు. అవినీతిని సంపూర్ణంగా అడ్డుకట్టు వేయాలంటే వేసినప్పుడే అడ్డకట్ట సాధ్యమని ఆశాభావం వ్యక్తం చేశారు. అవినీతికి పాల్పడేవారుకు ఇలా వ్యవహరిస్తే ప్రతి ఒక్కరికి సిగ్గు రావాలని సూచించారు. తద్వారా అవినీతికి పాల్పడడం కన్నా ఆడుక్కొని తినడం ఎంతో నయం అని అన్నారు. అవినీతి అనేది కార్యాలయంలో తారాస్థాయికి చేరిందన్నారు.
అవినీతికి పాల్పడే వారికి ఉరితీయడమే చాలా మంచిదన్నారు. ఐశ్వర్య అమ్మ నాన్నకు ఇంటి పట్టా ఇవ్వలేదని శుక్రవారం ఎమ్మెల్యే దృష్టికి కళాశాలలో జరిగిన సమావేశంలో తీసుకొచ్చారు. ఇలాంటి సమస్యలు మండల వ్యాప్తంగా వివిధ గ్రామాలలో అనేకం ఉన్నాయన్నారు. కార్యాలయానికి రానివి మరెన్నో సమస్యలు ఉన్నాయని వివరించారు. ఐశ్వర్య అనే విద్యార్థి తల్లిదండ్రులకు ఎమ్మెల్యే జోక్యంతో వెంటనే రెవిన్యూ అధికారులు పట్టా ఇవ్వడం పట్ల ఎమ్మెల్యేకి ధన్యవాదాలు తెలిపారు. ఎమ్మెల్యే చెబితే అధికారుల స్పందిస్తారు. కానీ పౌరులు చెబితే అధికారులు పట్టించుకోని దుస్థితి ఇక్కడ నెలకొందని, ఇది చాలా బాధాకరమన్నారు. ప్రజల పన్నులతో వేతనాలను పొందే అధికారులు ప్రజా సమస్యల పరిష్కరించడంలో నిర్లక్ష్యం నిండాలని అని తెలిపారు.
,ఇకనైనా అధికారులు తీరు మారి ప్రజా సమస్యల పరిష్కారానికి పాటుపడేలా పనిచేయాలని కోరారు.

# ఏపీ అభివృద్ధి రథసారథి: లక్షలాది మందికి ఉపాధినిచ్చి, ప్రజా గళంగా మారిన ధీశాలి బోడె రామచంద్ర యాదవ్!



**విజయవాడ: జనసముద్రం ప్రతినిధి సురేష్**
ఒక పారిశ్రామికవేత్తగా వేలాది మందికి ఉపాధిని కల్పించి, అనంతరం రాజకీయాల్లోకి వచ్చి ప్రజా సమస్యలపై గళమెత్తిన నాయకుడు బోడె రామచంద్ర యాదవ్. ఆయన ప్రస్థానంలో ఉపాధి కల్పన, ప్రజాస్వామ్య స్ఫూర్తిని నిలపడం వంటి సానుకూల అంశాలు ప్రముఖంగా కనిపిస్తాయి.
వేలాది మందికి ఉపాధి కల్పించిన పారిశ్రామికవేత్త బోడెరామచంద్రయాదవ్రాజకీయాల్లోకి రాకముందు విజయవంతమైనమరియుస్థిరపడినపారిశ్రామికవేత్త గా ఉన్నారు. ఆయన స్థాపించిన పరిశ్రమలు, వ్యాపార సంస్థల ద్వారా చిత్తూరు జిల్లా మరియు ఆంధ్రప్రదేశ్‌లోని పరిసర ప్రాంతాలకు చెందిన వేలాది మంది యువతకు ఉద్యోగ అవకాశాలను కల్పించారు. నిరుద్యోగ సమస్య తీవ్రంగా ఉన్న ప్రాంతంలో, స్థానిక యువతకు ఉపాధి మార్గాలను చూపించడం ద్వారా ఆయన ఏపీ అభివృద్ధి రథసారథిగా, సమాజానికి చేసిన అతి ముఖ్యమైన సామాజిక సేవగా దీన్ని భావించవచ్చు.
ప్రజాస్వామ్య స్ఫూర్తిని నిలబెట్టిన నాయకుడు రాజకీయాల్లో, ప్రతిపక్ష నాయకుడి పాత్ర చాలా కీలకమైనది. రామచంద్ర యాదవ్ బలంగా, నిర్భయంగా ప్రతిపక్ష గళాన్ని వినిపించారు.
**ప్రజా సమస్యలపై పోరాటం:** పుంగనూరు నియోజకవర్గంలో స్థానిక ప్రజా సమస్యలు, మౌలిక వసతులు, సామాజిక భద్రత వంటి అంశాలపై అధికార పార్టీ వైఫల్యాలను ఎత్తి చూపడానికి ఆయన అలుపెరగని పోరాటం చేశారు.
**రాజకీయ చైతన్యం:** నిరసనలు మరియు సమావేశాల ద్వారా ఆయన స్థానిక ప్రజల్లో రాజకీయాలపై, తమ హక్కులపై చైతన్యం పెంచేందుకు కృషి చేశారు. ధీశాలిగా అధికారానికి ఎదురొడ్డి, ప్రజల కోసం పోరాడారు.
సామాజిక సేవలో చురుకు ఆయన రాజకీయ కార్యకలాపాలతో పాటు, అనేక సందర్భాల్లో దాతృత్వ కార్యక్రమాలు నిర్వహించినట్లు సమాచారం ఉంది. ఒక పారిశ్రామికవేత్తగా మరియు నాయకుడిగా, ఆయన స్థానిక పాఠశాలలు, ఆలయాలు లేదా పేదరికం ఎదుర్కొంటున్న కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించి, తన సామాజిక బాధ్యతను చాటుకున్నారని ఆయన వర్గీయులు పేర్కొంటారు.
బోడె రామచంద్ర యాదవ్ తన పారిశ్రామిక శక్తిని ప్రజా సేవకు ఉపయోగించి, స్థానిక రాజకీయాల్లో తనదైన ముద్ర వేశారు. ఉపాధి కల్పన ద్వారా సమాజానికి సేవ చేయడంతో పాటు, ప్రజాస్వామ్య స్ఫూర్తిని నిలబెడుతూ ఆయన చేస్తున్న పోరాటం ఆంధ్రప్రదేశ్ రాజకీయ చరిత్రలో ఒక ముఖ్య ఘట్టంగా నిలుస్తుంది.

# వాతావరణ మార్పులకు అనుగుణంగా రైతులు సమయార్థం కావాలి

**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ డిసెంబర్ 6**
రైతులు వాతావరణ మార్పులు అనుగుణంగా ఆహార భద్రత జీవనోపాధి స్థిరత్వాన్ని పెంపొందించడమే ఏడి ఏపీ టి ఆర్ 4ఆర్
ప్రాజెక్టు ముఖ్య ఉద్దేశమని లక్కిరెడ్డిపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ ఎస్ఎండి షఫీ నాయక్ పేర్కొన్నారు
శనివారం అడాప్ట్ 4ఆర్ ప్రాజెక్ట్ స్టేట్ ప్రోగ్రాం మేనేజర్ నరసింహారెడ్డి మరియు అన్నమయ్య జిల్లా ట్రైనీ అసోసియేట్ చందన యశోద తో కలిసి మార్కెట్ కమిటీ ప్రాంతాన్ని పరిశీలించారు
ఈ సందర్భంగా షఫీ నాయక్ మాట్లాడుతూ అడాప్ట్ ఫోర్ ఆర్ ప్రాజెక్టు కింద లక్కిరెడ్డిపల్లి చిన్నమండెం 20 గ్రామ పంచాయతీలను ఎంపిక చేశారని
ఈ గ్రామ పంచాయతీలను స్థానిక వనరులు మరియు కమ్యూనిటీ ఆధారిత భాగస్వామ్యం ప్రణాళికలురూపొందిస్తారని వాతావరణం మార్పులు



కనుగుణగా రైతులను హెచ్చరిక వ్యవస్థలు ద్వారా సన్నద్ధం చేయడం రైతులకు స్థిరమైన పద్ధతులు అందించి వాతావరణ సవాళ్లు అనుగుణంగా అధిక దిగుబడి వచ్చే మార్గాలను ద్వారా
రైతులను బలోపేతం చేయడం జరుగుతుందని అన్నారు అనంతరం లక్కిరెడ్డిపల్లి మార్కెట్ ప్రాంతాన్ని అడాప్ట్ ఫోర్ ఆర్ స్టేట్ ప్రాజెక్టు మేనేజర్ నరసింహారెడ్డి తో కలిసి పరిశీలించారు



ఈ కార్యక్రమంలో డివిఎంసి మెంబర్ రాజశేఖర్ రైతు సాధికారత సిబ్బంది చంద్రమోహన్ రెడ్డి గంగిరెడ్డి రాజేష్ నరసరాజు తదితరులు పాల్గొన్నారు

H.O. Mobile : 9494184136
JANASAMUDRAM NEWS
Telugu Daily
RNI APTEL : 16151
జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
Published by Rajeshwari Publications
www.janasamudram.com fb/janasamudram 9494184136

## సాలాబాద్ తెలుగుదేశం నేత కలి శెట్టి పెంచలయ్య అకాల మృతి

### - మృతుని కుటుంబానికి రూ.30 వేల ఆర్థిక సాయంబాధిత కుటుంబానికి తెలుగుదేశం అండ

**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్ డిసెంబర్ 6 :**

సాలాబాద్ గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకుడు కలిశెట్టి పెంచలయ్య తిరుపతిలో శనివారం అకస్మాత్తుగా మృతి చెందడం తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. ఈ దుర్ఘటనపై సమాచారం అందగానే తెలుగుదేశం పార్టీ నాయకుడుబొబ్బిలి రాయుడు స్పందించి వెంటనే పార్టీ శ్రేణులకు విషయం తెలియజేశారు. ఆయన ద్వారా తెలుగుదేశం నాయకులు గజ్జల నరసింహారెడ్డి, ఎస్వీ రమణ, సాలాబాద్ బుజ్జిలులకు సమాచారం చేరగా, పార్టీ నేతలు, కార్యకర్తల్లో తీవ్ర దిగ్భ్రాంతి నెలకొంది. దీంతో బొబ్బిలి రాయుడుతో పాటుగజ్జల నరసింహారెడ్డి, ఎస్వీ రమణ, సాలాబాద్ బుజ్జిలు, ప్రతాప్ రెడ్డి, ఈశ్వరయ్య, సుబ్బరాయుడు, గజ్జల శ్రీనివాసుల రెడ్డి తదితరులు కలిసి సాలాబాద్ గ్రామానికి చేరుకుని మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు.



ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను ఓదార్చి, ఈ కష్టకాలంలో తెలుగుదేశం పార్టీ పూర్తి అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు.

పెంచలయ్య కుటుంబానికి తక్షణ సాయంగా తెలుగుదేశం పార్టీ నాయకులుగజ్జల నరసింహారెడ్డి, ఎస్వీ రమణ, సాలాబాద్ బుజ్జిలు ఒక్కొక్కరు రూ.10 వేల చొప్పున మొత్తం రూ.30 వేల నగదు



సహాయాన్ని అందజేశారు. కుటుంబ అవసరాలు, పిల్లల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని మరింత సహకారం అందించేందుకు పార్టీ ఉన్నత నేతల దృష్టికి తీసుకెళ్లనున్నట్లు వారు తెలిపారు.

పెంచలయ్య సేవలను గుర్తుచేసుకుంటూ నివాళులు అర్పించారు. "పెంచలయ్య కుటుంబం మన కుటుంబమే ప్రతి క్షణం పార్టీ అండగా ఉంటుంది" అని నాయకులు స్పష్టం చేశారు.

## దాతలకు గొప్ప అవకాశం

### నిత్య అన్నదానం వంట మనుషులకు ఒక నెల జీతం అందించండి

**ముక్కా వారి పల్లి జన సముద్రం న్యూస్ డిసెంబర్ 06**

ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం ముక్కావారిపల్లె సమీపంలోని పెద్ద ఓరం పాడు పంచాయతీ పాపిరెడ్డి పల్లె, అప్పారావు సర్కిల్ కాశీనగరం జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం నందు వంట మనుషులుగా పని చేస్తున్న ఇద్దరు మహిళలకు నవంబర్ నెల జీతం అందించుటకు దాతలు సహాయం అవసరమని జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం వర్కింగ్ మేనేజర్ రఘురామయ్య పత్రికా రంగానికి ఒక ప్రకటనలో తెలిపారు

2011 సంవత్సరము నుండి అనేక రకాల సేవా కార్యక్రమాలను అందిస్తూ ఎన్నో పేద కుటుంబాలను ఆదుకుంటూ ఎంతోమంది ఆకలి తీరుస్తూ కొనసాగుతున్న జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం సేవలను



గుర్తిస్తున్న దాతలు స్వయంగా సందర్శించి అక్కడ పనిచేస్తున్న వంట మనుషులకు ఒక్కొక్కరికి 6000 చొప్పున ఇద్దరికీ జీతం అందించుటకు దాతలు ముందుకు రావాలని స్వయంగా సందర్శించి ఇద్దరు వంట మనుషులకు ఒక నెల జీతం అందించుటకు దాతలకు గొప్ప అవకాశం కల్పిస్తున్నట్లు జీవనజ్యోతి ఆనంద నిలయం బృందం ప్రత్యేకంగా కోరారు సంప్రదించవలసిన మొబైల్ నెంబర్ 97031057






5 5,9030068619,7382868619,

## కాంగ్రెస్ సిపిఐ సమర్థిస్తున్న సర్పంచ్ పూనెం.కృష్ణ సిపిఐ19 వ వార్డు నెంబర్ తుర్రం. మహేష్ విజయాన్ని కోరుతూ కూటమి నేతలు లంబాడి కాలనీలో శనివారం విస్తృతంగాప్రచారం నిర్వహించారు.



**జనసముద్రం న్యూస్ డిసెంబర్ 6**
**బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం**

డిసెంబర్ 11న జరుగుతున్న భద్రాచలం గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ సిపిఐ పార్టీలు బలపరుస్తున్న సర్పంచి అభ్యర్థి పూనెం. కృష్ణ.గుర్తయిన కత్తెర గుర్తుకు అధిక సంఖ్యలో ఓట్లు వేయాలని అలాగే కూటమి నుండి 20 వార్డులలో అభ్యర్థులను గెలిపించాలని కాంగ్రెస్ సిపిఐ నేతలు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

రేవంత్ రెడ్డి ప్రభుత్వ హయాంలో మహిళలకు ఉచిత బస్ సౌకర్యం, 500 రూపాయలకే సిలిండర్, సన్న బియ్యం,200 యూనిట్లు కరెంటు వాడుకున్న వారికి ఉచిత సౌకర్యం మొదలగు సంక్షేమ పథకాల తో పేద మధ్యతరగతి ప్రజలకు సౌకర్యంగా ఉంటుందని సర్పంచి అభ్యర్థి తెలియజేశారు. ప్రజలు కాంగ్రెస్ ,సిపిఐ అభ్యర్థులను గెలిపించాలని నేతలు కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో సర్పంచి అభ్యర్థి పూనెంకృష్ణ, అడబాల వెంకటేశ్వరరావు, సిపిఐ నాయకులు వెంకన్న, ఏఐటిసి పట్టణ కన్వీనర్ కంభం మెట్టు శ్రీనివాస్, కుంజా రామారావు, నారాపొంగు ఏసు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు


## స్థానిక సమరానికి సై అంటున్న మహిళలు

### ఓటు హక్కును సద్వినియోగం చేసుకునేందుకు ఉత్సాహం కనబరుస్తున్న యువకులు

**జనసముద్రం ,06 డిసెంబర్**
**జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి:**

తెలంగాణ రాష్ట్రంలో మూడు విడుతలుగా గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించేందుకు ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ విడుదల చేయడంతో మహిళలుకూడాస్థానిక సమరానికి సై అంటున్నారు. కరీంనగర్ జిల్లాలోని హుజురాబాద్ నియోజకవర్గం లో గల జమ్మికుంట, ఇల్లందకుంట, వీణవంక మండలాలలోని గ్రామాలలో సర్పంచిగా, వార్డు మెంబర్ గా నామినేషన్ లు వేసి తీవ్ర స్థాయిలో పోటీకి సిద్ధమవుతున్నారు.

నూతనంగా ఓటు హక్కు పొందిన యువతీ, యువకులు మొదటిసారిగా తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఎక్కువ మొత్తంలో




ఉత్సాహం కనబరుస్తున్నారు.

ఆయా గ్రామాలలో తండ్రి, కొడుకు, అత్త, కోడలు, అన్న దమ్ములకు పోటీ లోగి దిగడం ఆశ్చర్యానికి గురిచేస్తుంది.



పోటీ దారులలోని కొందరిలో గెలుపు అనే ఆశాభావంతో ముందుకు వెళ్ళడానికి సంసిద్ధత వ్యక్తం చేస్తున్నారు.

## సమస్యలను కత్తిరించే కత్తెర గుర్తు జోరు

### జీలుగులలో గ్రామాల్లో నిరాజనం పలుకుతున్న ఓటర్ మహాశయులు

**ఎల్కతుర్తి, డిసెంబర్ 06 (జనసముద్రం)**

ఎల్కతుర్తి మండలంలోని జీలుగుల గ్రామ సర్పంచ్ ఎన్నికల్లో కత్తెర గుర్తు విపరీతమైన ఊపును సంతరించుకుంది. బీఆర్ఎస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి రావుల అలేఖ్య ప్రదీప్ గౌడ్ చేపట్టిన విస్తృత జనసందర్శన యాత్రకు గ్రామస్తుల నుంచి విశేష స్పందన లభిస్తోంది.ప్రతి ఇంటిని కాలినడకన సందర్శించిన అలేఖ్య ప్రదీప్ గౌడ్‌కు గ్రామస్థులు నిరాజనం పలుకుతూ స్వాగతం లభిస్తోంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గ్రామం అభివృద్ధి పథంలో ముందుకు సాగాలంటే బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థి విజయం సాధించాలి. కత్తెర



గుర్తుకు మీ అమూల్యమైన ఓటు ఇచ్చి నన్ను గెలిపించండి అని కోరారు.అలేఖ్య ప్రదీప్ గౌడ్ గ్రామ అభివృద్ధి ప్రణాళికలను వివరించారు. గ్రామ రహదారుల అభివృద్ధి, మురికివాడల పరిశుభ్రత, కాలువల పూర్తిస్థాయి శుద్ధీకరణ, ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్యా వసతులు, గ్రామాన్ని సస్యశ్యామలంగా మార్చే కార్యక్రమాలు.ఇలా అనేక అంశాలను ప్రజల సమస్యలతో అనుసంధానిస్తూ అందరికీ చేరువగా పనిచేస్తానని హామీ ఇచ్చారు.మీ కష్టనష్టాల్లో పాలుపంచుకునే కుటుంబ సభ్యుడిలా ఉంటాను. ఒక్క అవకాశం ఇస్తే జీలుగుల గ్రామాన్ని మరింత అభివృద్ధి దిశగా తీసుకెళ్తాను" అని ఓటర్లను అభ్యర్థించారు.

## జగన్ క్షమాపణ చెప్పాలి కూరాకుల బుజ్జి.

**జనసముద్రం న్యూస్ డిసెంబర్ 6**
**ఏలూరు జిల్లా ద్వారకాతిరుమల.**

ద్వారకాతిరుమల యాదవ కళ్యాణమండపం లో శనివారం ఉదయం జిల్లా యాదవ సంఘం సెక్రెటరీ కూరాకుల బుజ్జి మాట్లాడుతూ బిసి వర్గానికి చెందిన మాజీ ఐఏఎస్ కృష్ణయ్యని ప్రస్తుత డిఐజి సీనియర్ ఐపీఎస్ అధికారి జెట్టి గోపీనాథ్ ను అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ అగౌరపరుస్తూ మాట్లాడిన మాజీ సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి వారిరువురికి వెంటనే క్షమాపణ చెప్పాలని జిల్లా యాదవ సంఘం సెక్రెటరీ కూరాకుల బుజ్జి డిమాండ్ చేశారు. నీతి నిజాయితీ గల యాదవ అధికారుల మీద చేసిన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలన్నారు.



ఈ కార్యక్రమంలో యాదవ కళ్యాణ మంటపం కమిటీ సభ్యులు ములకాల రాంబాబు ,కంచం దుర్గారావు, యాదవ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## నేడు మాజీ సర్పంచ్ ఉప్పుతోళ్ళ నాగులు ప్రథమ వర్ధంతి కాంంర్యక్రమం

**జనసముద్రంన్యూస్ , పల్నాడు జిల్లా, వెల్దుర్తి మండలం, డిసెంబర్ 6 :**

మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలంలోని పట్లవీడు గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ఉప్పుతోళ్ళ నాగులు ప్రథమ వర్ధంతి కార్యక్రమం నేడు అనగా 7.12.2025 ఆదివారం జరుగుతుందని, అధిక సంఖ్యలో పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొనాలని, టీడీపీ పార్టీ ఆవిర్భావం నుంచి సామాన్యకార్యకర్తగా పార్టీలో పనిచేసినఆయన పట్ల వీడుసర్పంచ్‌స్థాయికిఎదిగారని ఇటీవలఆరోగ్యం సహకరించక మరణించారని కుటుంబ సభ్యులు తెలిపారు.


## బదిలీపై వెళ్లిన రామాపురం ఎస్ఐ వెంకట శివారెడ్డి కి వీడ్కోలు పలికిన రమేష్ రెడ్డి

**రామాపురం జనసముద్రం న్యూస్ డిసెంబర్ 6**

అన్నమయ్య జిల్లా రామాపురం మండలం రామాపురం లో ఎస్ఐగా పనిచేస్తున్నటువంటి వెంకట శివారెడ్డి బదిలీపై వెళ్తున్న ఆయనను లక్కిరెడ్డిపల్లిమాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మద్దిరేవుల రమేష్ రెడ్డి టిడిపి నాయకులు ఆగ్రో వెంకట్ రెడ్డి శివారెడ్డి మండల బిజెపి నాయకులు సుబ్బరాయుడు మరియు ఇతర నాయకులు వీడ్కోలు పలికారు



## కారంపూడి లో ఘనంగా జరిగిన అంబేద్కర్ వర్ధంతి వేడుకలు



**జనసముద్రంన్యూస్, కారంపూడి, డిసెంబర్ 6**

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా టిడిపి ఆధ్వర్యంలో శనివారం పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం కారంపూడి పట్టణంలో అంబేద్కర్ విగ్రహం వద్ద ఘనంగా వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం టిడిపి నేతలు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి అని, ప్రతిఒక్కరికి అయన చూపిన దిశా నిర్దేశం ఒక గీటురాయిగా ఉంటుందని వారు అన్నారు. అంబేద్కర్ ఆశయాలను కూటమి ప్రభుత్వం అనుసరిస్తుందని ఈ సందర్భంగా వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కారంపూడి పట్టణ టిడిపి మాజీ అధ్యక్షుడు కటికల బాలకృష్ణ, తండా మస్తాన్ జానీ, సొసైటీ చైర్మన్ నాగవరపు రాముడు, ఎస్పిఆర్ కృష్ణ , తోట నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల్లో చిరస్మరణీయ ముద్ర వేసిన సేవలు

### విజయవాడలో సేవాదీపంగా వెలుగుతున్న బోడె రామచంద్ర యాదవ్

**విజయవాడ: కృష్ణాజిల్లా జనసముద్రం ప్రతినిధి సురేష్**

ప్రజా సేవకే ప్రాధాన్యం ఇబ్బందుల్లో అండగా నిలబడి, రాజకీయాలకు అతీతంగా ప్రజల మనసుల్లో స్థానం సంపాదించిన నాయకుడు బోడె రామచంద్ర యాదవ్. రాష్ట్ర రాజకీయాల్లో చురుకుగా వ్యవహరిస్తూనే, విజయవాడ మరియు పరిసర ప్రాంతాల్లో చేపట్టిన సేవా కార్యక్రమాల ద్వారా ఆయన వేలాది మంది జీవితాల్లో వెలుగులు నింపుతున్నారు.

నిరుద్యోగ యువతకు చేయూత– ఉపాధి అవకాశాలకై ప్రత్యేక కృషి

విజయవాడలోని నిరుద్యోగ సమస్యను తీర్చాలనే లక్ష్యంతో రామచంద్ర యాదవ్ ప్రత్యేక దృష్టి సారించారు.

**ఉద్యోగ శిబిరాలు:**

అనేకసార్లు భారీ స్థాయిలో మెగా జాబ్ మేళాలు నిర్వహించి, ప్రముఖ కంపెనీలను యువతతో నేరుగా కలిపే అవకాశం కల్పించారు.

ఈ శిబిరాల ద్వారా వేలాది మంది యువకులకు ఉద్యోగ అవకాశాలు లభించాయి.

**నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు:**

పేద, మధ్యతరగతి యువతకు ఉచిత శిక్షణ అందించే నైపుణ్యాభివృద్ధి కేంద్రాల ఏర్పాటు కోసం ముందుండి కృషి చేశారు.

కంప్యూటర్లు, టెక్నికల్ ట్రైనింగ్స్, కమ్యూనికేషన్ స్కిల్స్ వంటి విభాగాల్లో శిక్షణ అందేలా పర్యవేక్షించారు.

ఆపదలో అండగా – విపత్తు సేవల్లో ముందుండే నేత

విజయవాడలో వరదలు, అత్యవసర పరిస్థితులు, ప్రకృతి వైపరీత్యాల సమయంలో తక్షణమే సహాయక చర్యల్లో చేరడం రామచంద్ర యాదవ్ ప్రత్యేకత.

**వరదల సమయంలో సేవలు:**

కృష్ణా నది వరదలతో ప్రభావితమైన కృష్ణలంక, భవానీపురం, యనమలకొండ వంటి లోతట్టు ప్రాంతాల్లో



వేలాది కుటుంబాలకు ఆహారం, దుస్తులు, నిత్యావసర సామాగ్రిని పంపిణీ చేశారు.

అనేక ఇళ్లకు సురక్షిత ప్రాంతాలకు తరలింపులో కూడా పర్సనల్‌గా పర్యవేక్షించారు.

సేవే ధ్యేయం – ప్రజల హృదయాల్లో చిరస్థాయి ముద్ర

ప్రజల సమస్యలపై స్పందించడంలో, ఎవరి అభ్యర్థన వచ్చినా తక్షణ చర్యలు తీసుకోవడంలో రామచంద్ర యాదవ్ చూపిస్తున్న తీరు ప్రజల్లో విశేష ఆదరణ కలిగించింది.

ఉద్యోగాలు, విద్య, ఆరోగ్యం, ఆపదసమయంలో సహాయంప్రతి రంగంలో అందిస్తున్న సేవలు ఆయనను విజయవాడ ప్రజలకు మరింత చేరువ చేశాయి.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram